జాతీయ దినపత్రిక

Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్


ఎడిటర్ : సి. శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 సంచిక :292 పేజీలు 8 వెల : 5 బుధవారం 25 జూన్ 2025





దీనిపై దుష్ప్రచారాన్ని అడ్డుకోవాలి

తెలంగాణ వాడుకోగా మిగిలిన నీటినే వాడుకుంటాం

తెలంగాణ అనేక ప్రాజెక్టులు కడుతున్న అడ్డుకోవడం లేదు

కేబినెట్‌లో సీఎం చంద్రబాబు వెల్లడి

# బనకచర్లతో తెలంగాణకు నష్టం లేదు

## సుపరిపాలనలో తొలిఅడుగు

అమరావతి: పోలవరం బనకచర్లపై తెలంగాణ నేతలు అందరూ మాట్లాడుతున్నారని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. తెలంగాణ కేబినెట్‌లో బనకచర్లపై వాళ్లు డిస్కస్ చేశారని అన్నారు. ఏపీ కూడా మన వాదనలు వినిపించాలని సూచించారు. తెలంగాణ వాళ్లు అనుమతి లేని ప్రాజెక్ట్‌లను కూడా కడుతున్నారని సీఎం చంద్రబాబు గుర్తుచేశారు. ఇంకా చాలా ప్రాజెక్ట్‌లను వాళ్లు కడుతున్నారని తెలిపారు. తెలంగాణ వాడుకోగా మిగిలిన నీళ్లను మాత్రమే కదా ఏపీ వాడుకునేదని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. తెలంగాణ నేతలు బనకచర్లపై రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. వరద జలాలను మనం వాడుకుంటామని.. ఈ విషయాన్ని ప్రజలకు అర్థమయ్యే రీతిలో కూటమి నేతలు చెప్పాలని ఆదేశించారు. పోలవరం - బనకచర్ల ప్రాజెక్ట్‌పై మనం దశల వారిగా ముందుకు వెళ్తామని సూచించారు. ఆ తర్వాత కేంద్రప్రభుత్వం ఏం చెబుతుందో దాని ఆధారంగా మనం నిర్ణయం తీసుకుందామని వివరించారు. ఈ ప్రాజెక్ట్‌లు ఎప్పుడూ శంకుస్థాపన చేస్తామనేది త్వరగా నిర్ణయించాలని మంత్రి లోకేష్ అన్నారు. పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్ట్‌కి అవసరమైతే కేంద్ర ప్రభుత్వ జోక్యం కూడా అవసరమని సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ విషయం అర్థమయ్యేలా చెప్పేందుకు అవసరమైతే కేంద్రం ద్వారా ఓ సమావేశం ఏర్పాటు చేద్దామని చెప్పారు. సున్నితమైన పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్ట్‌పై నేతలు పూర్తి అవగాహనతో జాగ్రత్తగా మాట్లాడాలని దిశానిర్దేశర చేశారు. పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టుపై తెలంగాణకు ఉన్న అనుమానాలను నివృత్తి చేయాలని సీఎం చంద్రబాబు మంత్రులు, నేతలకు సూచించారు. ఈ ప్రాజెక్టు ద్వారా వరద జలాలే వాడుకుంటున్నట్లు చెప్పారు. ఈ ప్రాజెక్టు వల్ల తెలంగాణకు ఎలాంటి నష్టమూ లేదని అన్నారు. సచివాలయంలో రాష్ట్రమంత్రివర్గ సమావేశం ముగిసింది. మొత్తం 42 అజెండా అంశాలకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అనంతరం రాజకీయ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. 'తెలంగాణలో అనుమతులు లేకుండా ఎన్నో ప్రాజెక్టులు చేపట్టినా అభ్యంతరం చెప్పలేదు. పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టుపై నేతలంతా మాట్లాడాలి. కేవలం రాజకీయం కోసమే తెలంగాణలో కొందరు అభ్యంతరాలు చెబుతున్నారు. ప్రజలకు వాస్తవాలు వివరించాల్సిన బాధ్యత మంత్రులు, నాయకులపై ఉంది.' అని అన్నారు. అమరావతిలో మలివిడత భూసేకరణపై మంత్రివర్గంలో చర్చ జరిగింది. తొలివిడత నిబంధనలే మలివిడతకూ వర్తింపజేయాలని నిర్ణయించారు. సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాలను ఇన్‌ఛార్జి మంత్రి నేతృత్వంలో జిల్లాస్థాయిలో నిర్వహించాలని కేబినెట్ నిర్ణయించింది. ఆ తర్వాత నియోజకవర్గ స్థాయిలో కార్యక్రమాల నిర్వహణకు ఆమోదం తెలిపారు. ఏడాదిలోగా రెవెన్యూ సమస్యలన్నీ పరిష్కరించాలని సీఎం తేల్చి చెప్పారు. సాంకేతిక సమస్యల సాకుతో దాటవేత ధోరణి సరికాదని, ఇబ్బందులుంటే తనతో మాట్లాడవచ్చన్నారు. రెవెన్యూ సమస్యలపై తరచూ అడుగుతూనే ఉంటానని గట్టిగా చెప్పారు. కూటమి ఏడాది విజయాలు ఇంటింటికీ తీసుకెళ్లే కార్యాచరణ రూపొందించామన్న సీఎం.. జులై 1 నుంచి ఎమ్మెల్యేలు ఆ బాధ్యత తీసుకోవాలన్నారు. జిల్లా స్థాయిలో ఏడాది పాలనపై జిల్లా ఇన్‌చార్జి మంత్రి సమావేశం పెట్టాలని కోరారు. నియోజకవర్గ స్థాయిలో ఎమ్మెల్యేలు ఏడాది పాలనపై సమావేశాలు ఏర్పాటు చేయాలని సూచించారు.

ఈ సమావేశాల్లో ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు వివరించాలని చెప్పారు. ఈ నెలాఖరులోపు ఈ సమావేశాలు నిర్వహించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. జులై 1వ తేదీ నుంచి ఏడాది పాలనపై ఎమ్మెల్యేలు ఇంటింటికీ తిరిగి వివరించాలని నిర్దేశిరచారు సీఎం చంద్రబాబు. కూటమిలోని అన్ని పార్టీల నేతలను కలుపుకొని ముందుకు వెళ్లాలని కోరారు.



2వ

## వైకాపా నేత మనవడికి జగన్ అన్నప్రాసనం

వైసిపి కార్యాలయంలో సందడిగా వేడుక



# సైబర్ నేరగాళ్ల ఉచ్చులో టెక్కీ

తిరుపతి: సైబర్ నేరగాళ్లు రోజురోజుకు రెచ్చిపోతున్నారు. పోలీసులు ప్రజల్లో అవగాహన పెంచుతూ అప్రమత్తం చేస్తున్నప్పటికీ సైబర్ నేరగాళ్ల వలకు చిక్కుతున్నవారి సంఖ్య పెరుగుతూనే ఉంది. తిరుపతిలో ఓ సాఫ్ట్ వేర్ ఉద్యోగి సైబర్ నేరగాళ్ల వలలో పడి భారీగా సొమ్ము పోగొట్టుకున్నాడు. ఇందుకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి. తిరుపతి రురల్ పోలీస్ స్టేషన్ పరిధిలో వర్క్ ఫ్రమ్ హోమ్ లో భాగంగా ఇంటి నుంచే పని చేస్తున్న ఓ సాఫ్ట్ వేర్ ఉద్యోగి సైబర్ నేరగాళ్ల మాయమాటలు నమ్మి రూ. 2 లక్షల 18 వేలు పోగొట్టుకున్నాడు. మొదట పార్ట్ టైం జాబ్ అంటూ బాధితుడికి వాట్సాప్ లో మెసేజ్ చేశారు కేటుగాళ్లు. కొన్ని లింకులు పంపి వాటికి రేటింగ్ ఇస్తే డబ్బులు ఇస్తామంటూ నమ్మించారు.అలా కొంత డబ్బులు ఇచ్చి తర్వాత పెట్టుబడి పెడితే లాభాలు వస్తాయంటూ ఆశ చూపారు కేటుగాళ్ళు.



2వ

## జగన్ కారణంగానే సింగయ్య మృతి

వీడియో నిజాలను తప్పుపట్టడం దారుణం

కాంగ్రెస్ బలోపేతం అందరికీ అవసరం

జిల్లా పర్యటనలో పిసిసి చీఫ్ షర్మిల

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం

## పెరగనున్న రైల్వే టిక్కెట్ ధరలు

### జూలై 1నుంచే అమల్లోకి కొత్త రేట్లు

న్యూఢిల్లీ:రైల్వే ప్రయాణికులకు ఇది షాకింగ్ న్యూస్. జూలై 1వ తేదీ నుంచి రైల్వే టికెట్ ధరలు పెరగనున్నాయి. నాన్ ఎసి మెయిల్/ఎక్స్‌ప్రెస్ ట్రైన్ టికెట్ ధరపై కిలోమీటర్‌కు పైసా, ఎసి తరగతి టికెట్ ధర కిలోమీటర్‌కు రెండు పైసలు పెరుగనుంది. ఈ విషయాన్ని కొన్ని మీడియా సంస్థలు వెల్లడించాయి. దీనిపై అధికారిక ప్రకటన ఇంకా రావాల్సి ఉంది. చాలా రోజుల తర్వాత రైల్వే టికెట్ ధరలు సవరిస్తున్నారు. తత్కాల్ టికెట్ బుక్ చేసుకోవాలంటే.. ఆధార్ అథంటికేషన్ తప్పనిసరని రైల్వే శాఖ ఇటీవల ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ మార్పు జూలై 1 నుంచి అమలులోకి రానుంది. దీంతో పాటే సమరించిన టికెట్ ధరలు కూడా అమలులోకి వస్తాయని తెలుస్తోంది. సబర్బన్ టికెట్ ధరలు, 500 కిలోమీటర్ల వరకూ సెకండ్ క్లాస్ ప్రయాణానికి ఈ పెంపు వర్తించదు.. 500 కిలోమీటర్లు దాటితే పైసా చొప్పున చెల్లించాలి. సెలవారీ టికెట్ ధరల్లోనూ ఎలాంటి మార్పు ఉండబోదని సంబంధిత వర్గాలు తెలిపాయి.

## జగన్ కారణంగానే సింగయ్య మృతి

నెల్లూరు: మాజీ సీఎం జగన్ పర్యటనలో సింగయ్య మృతి చెందడం దారుణమని, దీనికి జగన్ బాధయత వహించాలని పిసిసి చీఫ్ వైఎస్ షర్మిల అన్నారు.. జగన్ సైడ్ బోర్డు మీద నిలబడి ప్రయాణం చేయడమే తప్పని... జగన్ షేక్ హ్యాండ్ ఇస్తున్న సమయంలోనే సంఘటన జరిగిందన్నారు. ఫేక్ వీడియో అనడం దురదృష్టకరమన్నారు. జిల్లాలో వైఎస్ షర్మిలా రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఆకుతోట గిరిజనకాలనీ నుంచి ఇందిరా భవన్ వరకు ర్యాలీగా వెళ్లారు. గాంధీబొమ్మ సెంటర్ వద్ద వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు షర్మిల. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి విస్తృతస్థాయి సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఏపీలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కావడం అందరికీ అవసరమన్నారు. జగన్ ప్రతీ విషయంలోనూ ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. అధికారంలో ఉన్నప్పుడు జనంలోకి వచ్చిన పరిస్థితి లేదని... ఇప్పుడేమో జనసమీకరణతో బలప్రదర్శన చేస్తున్నారని ్ర÷ర్ అయ్యారు. 'జగన్‌కు నిబంధనలు, ఆంక్షలు ఉండవు.

మూడు బండ్లు అంటే, ముప్పై బండ్లతో వెళతారు. జగన్ మోదీ దత్తపుత్రుడనా? కార్ల కింద మనుషులని నలుపుకుంటూ పోతూ, మానవత్వం గురించి మాట్లాడుతారా? జగన్‌కు అసెంబ్లీకి వెళ్లి సమాధానం చెప్పే దమ్ము లేదు. రుషికొండలని ఎందుకు గుండుగొరిగారు? మద్యపాన నిషేధం చేస్తామని ఎందుకు కుంభకోణానికి పాల్పడ్డారు?' అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. కాంగ్రెస్‌ను నిలబెట్టడానికి తన అవసరం ఉందని పంపించారని తెలిపారు. తనకు, జగన్‌కు ఉన్న విభేదాలు, రాష్ట్ర సమస్యలతో పోల్చితే చాలా చిన్నవన్నారు. జగన్ సీఎం అయిన వెంటనే తమకు విభేదాలు వచ్చాయన్నారు. బీజేపీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ ఒక్కటే పోరాడగలదని స్పష్టం చేశారు. జగన్, వైఎస్ కుమారుడు అయినా మోదీకి దత్తపుత్రుడిగా ప్రతి బిల్లులోనూ బీజేపీకి మద్దతిచ్చారన్నారు. అదానీ, అంబానీలతో పాటు ఎవరికి ఏ మేలు కావాలన్నా చేశారని.. మెడలు వంచుతానని చెప్పి.. తానే మెడలు వంచారంటూ వ్యాఖ్యలు చేశారు. మన రాష్ట్రానికి ఏ మేలూ చేయని పార్టీ బీజేపీ అని విమర్శించారు. పదిహేనేళ్లుగా ఏపీ ప్రజలను బీజేపీ వెన్నుపోటు పొడుస్తుందన్నారు. ఇప్పుడు పోలవరానికి డబ్బులు ఇస్తామంటున్నారని... అయితే పార్లమెంటులో ఒక్క ఎంపీ కూడా పోలవరం ఎత్తు 45 ఉండాలని ప్రశ్నించే వారేలేరన్నారు. న్యూఢిల్లీని మించిన రాజధానిని నిర్మిస్తామన్నారని తెలిపారు. అన్నదాత సుఖీభవ కింద రైతుకి రూ.20వేలు ఇస్తామని, ఇప్పటికీ ఇవ్వలేదని విమర్శించారు. 80 లక్షల మంది రైతులు ఉంటే, 45 లక్షలకు కుదించారన్నారు. కర్నాటక, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వాలు మహిళలకు ఉచిత బస్సు బ్రహ్మాండంగా అమలు చేస్తుంటే, ఏపీలో ఇప్పటికీ అమలు కాలేదన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు 50 ఏళ్లకే ఫించను ఇస్తామన్నారని అన్నారు. 'మిమ్మల్ని ప్రశ్నిస్తున్న మా నాలుకలు మందమా? ప్రజలని మోసం చేస్తున్న మీ నాలుకలు మందమా? వెంటనే అన్ని పథకాలు, హామీలని నెరవేర్చాలని' వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. కాగా.. గాంధీబొమ్మ సెంటర్ వద్ద వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన షర్మిల.. పక్కనే ఉన్న మహాత్మాగాంధీ విగ్రహానికి నివాళులర్పించడాన్ని ఏపీసీసీ చీఫ్‌తో పాటు కాంగ్రెస్ నేతలు మరవడం చర్చకు దారి తీసింది.

## కృష్ణా, గోదావరి జలాలపై కుట్రలు

హైదరాబాద్:గోదావరి,కృష్ణ జలాల వినియోగానికి సంబంధించిన అంశంలో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు వ్యవహరిస్తున్న తీరును బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి జగదీష్ రెడ్డి తీవ్రంగా తప్పుబట్టారు. నీటి వాటా విషయంలో ఏపీ సీఎం చంద్రబాబు తెలంగాణకు నష్టం చేయాలని కుట్ర పూరితంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఈ కీలక అంశంపై రాష్ట్ర ప్రభుత్వానికి చురుగ్గా స్పందించాల్సిన అవసరం ఉన్నా, కేబినెట్ సమావేశంలో దీనిపై ఎలాంటి చర్చ జరగకపోవడం బాధాకరమన్నారు. తెలంగాణ భవన్‌లో జగదీష్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్రం ఎదుర్కొంటున్న కీలక సమస్యలపై తీవ్ర స్థాయిలో ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఇప్పటికే కృష్ణా జలాల విషయంలో ఆంధ్రప్రదేశ్ దోచుకున్న తీరును గుర్తు చేసిన ఆయన, ఇప్పుడు అదే పరిస్థితి గోదావరి జలాలపై పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ విషయంలో రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలు ఒక్కటై గోదావరి జలాలను కాపాడాల్సిన అవసరం ఉందని అన్నారు. బీజేపీ నేతలూ నిర్లక్ష్యంగా మాట్లాడకూడదని, కేంద్రంలో మంత్రి స్థాయిలో ఉన్న వారు కూడా వాస్తవ పరిణామాలు తెలుసుకోకుండా వ్యాఖ్యలు చేయడం హాస్యాస్పదమన్నారు. గోదావరి-కావేరీ లింక్ అంశాన్ని గొడవగా మార్చి, తన ప్రయోజనాలకు అనుగుణంగా వాడుకోవాలని చంద్రబాబు ప్రయత్నిస్తున్నారని విమర్శించిన జగదీష్ రెడ్డి, అపెక్స్ కమిటీ సమావేశం కోసమే ప్రయత్నించాలే తప్ప, చంద్రబాబుతో ప్రత్యక్ష సమావేశం అనే ఆలోచనే తప్పు అని అన్నారు. చంద్రబాబుతో చర్చలకు వెళ్లడం అంటే దాసోహంగా మారిపోయినట్టేనని,

తెలంగాణ ప్రభుత్వాన్ని ఈ విషయంలో గట్టిగా స్పందించాలంటూ డిమాండ్ చేశారు. కేసీఆర్ చేసిన సూచనలతో ఇప్పటి పరిస్థితులను పోల్చుతూ, అప్పట్లో కేసీఆర్ సముద్రంలో వృథాగా పోతున్న నీటిని రెండు రాష్ట్రాలు కలిసి ఎలా వినియోగించుకోవాలో ఆలోచించాలని లేఖ రాశారని గుర్తు చేశారు. కానీ ఇప్పుడు చంద్రబాబు చేస్తున్న ప్రయత్నం పూర్తిగా వక్రదిశలోనిదని, ఆయన లక్ష్యం తెలంగాణ ప్రజల హక్కులను పక్కదారి పట్టించడమేనన్నారు. రైతుల సంక్షేమం పేరుతో ప్రభుత్వం చేస్తున్న సంబరాలపై కూడా జగదీష్ రెడ్డి కఠినంగా స్పందించారు. 'రుణమాఫీ చేయకుండా రైతులను మోసం చేసినందుకా సంబరాలు? రైతు భరోసా మూడు విడతలు వాయిదా వేసినందుకా సంబరాలు?' అని ప్రశ్నించారు. రైతులు అంటే కేవలం కొన్ని రాజకీయ నేతల కుటుంబాలేనా అని మండిపడ్డారు. తెలంగాణ ప్రజలు నమ్మి గెలిపించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పుడు ఆంధ్ర ప్రయోజనాలను కాపాడేలా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ, రాష్ట్ర ప్రజల హక్కులను కాపాడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు.

# రాజధాని అమరావతిలో మరో 44వేల ఎకరాల సేకరణ



అమరావతి: రాజధాని రెండో విడత భూసేకరణను కేబినెట్ ఆమోదించింది. రాజధానిలో మరో 44వేల ఎకరాల సేకరణకు మంత్రి మండలి నిర్ణయం తీసుకుంది. స్వర్ణాంధ్ర పి4పై త్వరలో కమిటీలు ఏర్పాటు చేయడానికి ఓకే చెప్పింది. టెన్నిస్ ప్లేయర్ సాకేత్‌కు గ్రూప్-1 ఉద్యోగం ఇవ్వాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన ఏపీ కేబినెట్ సమావేశంలో పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు.. కీలక నిర్ణయాలకు ఆమోముద్ర వేశారు.. మంత్రివర్గ సమావేశం ముగిసిన తర్వాత.. మీడియాతో మాట్లాడిన మంత్రి కొలుసు పార్థసారథి.. కేబినెట్‌లో తీసుకున్న నిర్ణయాలను వెల్లడించారు.. ఈ ఏడాదిలో 25 కేబినెట్ సమావేశాలు జరిగాయి.. కొన్ని వందల నిర్ణయాలు ఇప్పటి వరకు తీసుకున్నాం.. ఏపీ సీఆర్డీఏ ల్యాండ్ పూలింగ్ స్కీమ్ ప్రకారం మరో విడత భూ సమీకరణకు కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. అమరావతిలో గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్.. విద్యా సంస్థలు.. ఆస్పత్రులు అందించే విధంగా భవిష్యత్ అవసరాల కోసం.. ల్యాండ్ పూలింగ్ జరుగుతుందన్నారు.. 2015లో కూడా 35 వేల ఎకరాల ల్యాండ్ పూలింగ్ జరిగింది.. అసైన్‌మెంట్, భూముల విషయంలో స్థానిక అధికారులతో విచారణ తర్వాత భూ సమీకరణ జరుగుతుందన్నారు. అన్ని నియమ నిబంధనలు ప్రకారం.. ఆధార్, పాస్‌పోర్ట్ వివరాల ఆధారంగా ల్యాండ్ పూలింగ్ జరుగుతుంది.. రైతులకు సంబంధించి ల్యాండ్ పూలింగ్ కు ఇచ్చే వారికి మెరుగైన ప్యాకేజ్ అందిస్తున్నాం అన్నారు.. అమరావతిలో జీఏడీ టవర్.. హెచ్‌వోడీ టవర్.. ఎన్సీసీ షాపూర్జీ పల్లంజీకి, ఎల్ అండ్ టీకి టెండర్ ఆర్డర్ ఇవ్వడానికి కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు..

ఇక, మున్సిపల్ శాఖలో 40 టౌన్ ప్లానర్ పోస్టుల మంజూరుకు కేబినెట్ ఆమోదం తెలిపింది.. భవన నిర్మాణంలో ఉన్న సమస్యలకు పరిష్కారం కోసం మున్సిపల్ నిబంధనల సవరణకు కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. టెన్నిస్ క్రీడాకారుడు మైనేని సాకేత్ కు డిప్యూటీ కలెక్టర్ ఉద్యోగం ఇచ్చేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. గండికోట ప్రాంతంలో టూరిజం అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకునేలా సీఎం చంద్రబాబు ఆదేశాలు ఇచ్చారు. కరోన వల్ల నిర్మాణ సంస్థల పనులు నిలిచి పోయాయి.. కరోన వల్ల వ్యాపారం దెబ్బ తిన్న కాంట్రాక్టర్లకు పనులకు సంబంధించిన టెండర్లలో ప్రాధాన్యత ఇచ్చేలా కేబినెట్ నిర్ణయం తీసుకుందన్నారు.. పోలవరం ప్రాజెక్ట్ 2027లో పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు అధికారులను సూచించారని తెలిపారు. . ఇక, బనకచర్ల ప్రాజెక్ట్ కు సంబంధించి చర్చ జరిగింది. రెండు రాష్ట్రాలకు నష్టం జరగకుండా వృథాగా పోయే నీటిని రెండు రాష్ట్రాల సంక్షేమం దృష్టిలో పెట్టుకుని నిర్ణయం తీసుకోవాలని సీఎం ఆలోచన. ఎవరికి నష్టం చెయ్యాలని. హక్కులు తీసుకోవాలని ఆలోచన లేదని స్పష్టం చేశారు.. అమరావతిలో కన్వెన్షన్ సెంటర్ ఏర్పాటుకు సీఎం సూచన చేశారు..

విజయవాడలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం ప్రాంతంలో సాంస్కృతిక శాఖకు బాధ్యతలు అప్పగిస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. అమరావతిలో స్టార్ హోటల్ నిర్మాణానికి ఎస్ఐపీబీ ప్రతిపాదనలకు కేబినెట్ ఆమోదం తెలిపిందని మంత్రి కొలుసు పార్థసారథి వెల్లడించారు.. రెవెన్యూ సమస్యలను ఏడాదిలోపు పరిష్కరించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఎక్కువగా రెవెన్యూ సంబంధిత సమస్యలు వస్తున్నాయని చెప్పుకొచ్చారు. అన్నక్యాంటీన్లను ప్రతి నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేయాలని నిర్దేశిరచారు. అన్న క్యాంటీన్లను మానిటర్ చేయడానికి, ఎవరైనా విరాళాలు ఇస్తే తీసుకోవడానికి ఒక కమిటీని వేయాలని చంద్రబాబు సూచించారు. అనకాపల్లిలో ఆర్సెల్ మిట్టల్ స్టీల్‌కు సెప్టెంబర్‌లో శంకుస్థాపన చేసే విధంగా చూడాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. పంటలకు గిట్టుబాటు ధరలు కల్పిస్తున్నామని చెప్పుకొచ్చారు. జాతీయ స్థాయిలో కొన్ని పంటలకు డిమాండ్ లేకపోవడంతో మనం మార్కెట్‌లోనే కొంటున్నామని స్పష్టం చేశారు. పొగాకుకు మార్కెట్‌లో ధర తక్కువగా ఉండటంతో రూ. 250 కోట్లు కేటాయించామని అన్నారు. పొగాకును మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేస్తున్నామని పేర్కొన్నారు సీఎం చంద్రబాబు. ధరల స్థిరీకరణ నిధి ద్వారా పొగాకు, మామిడి, కోకో పంటల రైతులను ఆదుకుంటున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. తేమ శాతం ఎక్కువ ఉందనే కారణంతో పొగాకుకు మార్కెట్‌లో డిమాండ్ తక్కువ ఉన్నా మనం చొరవ తీసుకుని రైతులను ఆదుకుంటున్నామని అన్నారు. చేసిన మంచిని చెప్పుకోవటంలో మంత్రులు, ఎమ్మెల్యేలు ఎందుకు విఫలమవుతున్నారని ప్రశ్నించారు. రైతుల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని వివరిస్తూనే ప్రత్యామ్నాయ పంటల వైపు రైతును ప్రోత్సహించాలని సూచించారు. డిమాండ్‌కు తగ్గట్లుగా వాణిజ్య పంటలు వేసేలా రైతులను చైతన్య పరచాలని అన్నారు. ధరల స్థిరీకరణ నిధి ద్వారా పొగాకును ఇంత పెద్దమొత్తంలో కొనుగోలు చేయటం దేశ చరిత్రలో ఇదే ప్రథమమని ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్ఘాటించారు. వాణిజ్య పంటలని కొనుగోలు చేసింది కూడా ఏపీనేనని గుర్తుచేశారు. ప్రజలకు ఈ విషయం మాత్రం ఎందుకు చెప్పుకోలేక పోతున్నామని నేతలను అడిగారు. అమరావతిలో వివిధ కార్యక్రమాల నిర్వహణకు ప్రభుత్వ పరంగా కన్వెన్షన్ కేంద్రం ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. రాష్ట్రంలో 6497 మినీ అంగన్‌వాడీ కేంద్రాలను అంగన్‌వాడీ కేంద్రాలుగా అప్‌గ్రేడ్ చేస్తామని అన్నారు. టెంపుల్ టూరిజంతో పాటు ఏపీలో పర్యాటక అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. మచిలీపట్నం బీచ్ ఫెస్టివల్ సక్సెస్‌పై నేతలను సీఎం చంద్రబాబు ప్రశంసించారు. ఈ తరహా కార్యక్రమాలు పెద్దఎత్తున నిర్వహిస్తూ రాష్ట్రంలో పర్యాటకాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు ముఖ్యమంత్రి చంద్రబాబు. సీఆర్డీఏ పరిధిలో కొత్తగా తీసుకునే భూముల్లో ప్రభుత్వానికి సంబంధించి... 2019కు ముందు ఆరేళ్ల అనుభవ దారు ఎవరు ఉంటారో వారికే నష్టపరిహారం ఇవ్వాలని సీఎం చంద్రబాబు సూచించారు. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా వాళ్లు రాజధానిలో లా యూనివర్సిటీ ఏర్పాటు చేయడానికి సంబంధిత భూమి వాళ్లకు లీజ్‌కు ఇవ్వాలని మంత్రి మండలి నిర్ణయం తీసుకుంది. బిల్డింగ్ రూల్స్‌ను మరింత సరళతరం చేయాలని కేబినెట్ నిర్ణయించింది. గుజరాత్‌లో మాదిరిగా బిల్డింగ్ రూల్స్‌ను సరళతరం చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. రాజధాని అమరావతిలో కన్వెన్షన్ సెంటర్ ఏర్పాటుకి వెంటనే ఎ÷-లాన్ చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు.

# రైతులే మా ప్రథమ ప్రాధాన్యం



హైదరాబాద్:రైతు భరోసా కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. వ్యవసాయం అంటే.. రైతును రాజును చేయడం అని తెలుసన్నారు. రైతులకు అండగా నిలిచి, వారికి చేదోడువాదోడుగా కార్యక్రమాలు చేస్తున్నామని అన్నారు. వ్యవసాయాన్ని దండగ అనే స్థాయి నుంచి పండగ చేసేందుకే వైఎస్ఆర్ ఆనాడు ఉచిత విద్యుత్ అందించారని చెప్పారు. రైతుల ఆశీర్వాదం వల్లనే చిన్న వయస్సులో సీఎం అయ్యానని, రైతాంగం అభివృద్ధికి సాయశక్తులా కృషి చేస్తానని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన రైతు భరోసా నిధుల పంపిణీ కార్యక్రమం మంగళవారంతో పూర్తయింది. 9 రోజుల్లో 9 వేలకోట్ల మొత్తాన్ని రైతుల ఖాతాల్లో జమ చేశారు. రైతుభరోసా కార్యక్రమం విజయవంతంగా పూర్తయిన సందర్భంగా సచివాలయం ఎదురుగా రాజీవ్‌గాంధీ విగ్రహం వద్ద 'రైతు నేస్తం'కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడారు. కేసీఆర్ ఎగ్గొట్టిన రూ. 7 వేల కోట్ల రైతు భరోసా తమ ప్రభుత్వం ఇచ్చిందని అన్నారు. 70 లక్షల మంది రైతుల కళ్ళల్లో సంతోషం చూస్తున్నామని.. రైతుభరోసా కోసం 9 రోజుల్లో రూ. 9 వేల కోట్లు నిధులు రిలీజ్ చేయడం రికార్డ్ అని అన్నారు. 70 లక్షల మంది రైతులకు రైతు భరోసా ఇచ్చామని.. కోటి 49 లక్షల ఎకరాలకు రైతు భరోసా ఇచ్చామని అన్నారు. తెలంగాణ చరిత్ర అంతా రైతులదే అని... భూమి చుట్టూనే మన పోరాటాలు, జీవితాలు ముడిపడ్డాయని అన్నారు. రైతులను ఆదుకున్న చరిత్ర కాంగ్రెస్‌దే అని అన్నారు. మా ప్రజాప్రభుత్వంలో మొదటి ప్రాధాన్యం రైతులే. రైతుల తర్వాత మహిళలు, యువత మా ప్రాధాన్యం. రైతులకు రుణమాఫీ చేస్తామని ఎన్నికల్లో మాట ఇచ్చాం.. నిలబెట్టుకున్నాం అని సిఎం అన్నారు.. 25 లక్షల మందికిపైగా రైతులకు రుణమాఫీ చేశాం. గత ముఖ్యమంత్రి వరి వేసుకుంటే ఉరి వేసుకోవడమే అని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సన్నవడ్లు పండిస్తే బోనస్ ఇస్తామని చెప్పాం. అంతేకాకుండా 48 గంటల్లో డబ్బు జమ చేశాం. దేశంలోనే అత్యధికంగా వరి పండించే రాష్ట్రమని గర్వంగా చెప్పుకొంటున్నాం. గత ముఖ్యమంత్రి కేసీఆర్ రూ.8 లక్షల కోట్లకుపైగా అప్పులు మా నెత్తిన పెట్టి వెళ్లారు. రూ.లక్ష కోట్లతో కాళేశ్వరం కట్టడం.. కూలడం కూడా జరిగిపోయింది. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావుకు ఫామ్‌హౌస్‌లు ఎలా వచ్చాయి? రాష్ట్రం దివాలా తీస్తే వాళ్లంతా ఎలా సంపన్నులయ్యారు? కేసీఆర్ వేలాది ప్రభుత్వ పాఠశాలలు మూత వేయించారు. కానీ, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత 60 వేల ఉద్యోగాలు ఇచ్చాం. గ్రామాల్లో అమ్మ ఆదర్శ పాఠశాలలు తీసుకువచ్చామని అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ ధ్యేయం. మహిళలు సౌర విద్యుత్ ఉత్పత్తి చేసేలా చర్యలు చేపట్టాం. వెయ్యి మెగావాట్ల సౌర విద్యుత్‌పై విద్యుత్‌శాఖతో ఒప్పందం కుదుర్చుకున్నాం. మహిళలకు రూ.21వేల కోట్ల వడ్డీలేని రుణాలు ఇచ్చి ఆదుకున్నాం. మహిళా స్వయం సహాయక సంఘాల ఉత్పత్తుల విక్రయానికి చర్యలు చేపట్టాం.

శిల్పారామంలో 150 షాపుల ఏర్పాటుకు స్థలం కేటాయించాం. వెయ్యి బస్సులు కొని ఆర్టీసీకి మహిళలు అ÷-దదెకు ఇచ్చేలా చర్యలు చేపట్టాం. 8 వేల ఐకేపీ కేంద్రాలను మహిళల చేతుల్లో పెట్టాం. పాఠశాలల్లో ఆహార పదార్థాల సరఫరా బాధ్యతను స్వయం సహాయక సంఘాలకు అప్పగించాం. పదేళ్ల భారాస పాలన, 18 నెలల కాంగ్రెస్ పాలనపై చర్చ పెట్టాలి.' అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.గోదావరి జలాలపై అసెంబ్లీలో చర్చకు కేసీఆర్ సిద్ధమా?అని సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. 'అసెంబ్లీలో చర్చ కోసం స్పీకర్‌కు లేఖ రాయాలి. కేసీఆర్ చెప్పిన తేదీన అసెంబ్లీలో చర్చ చేపట్టే బాధ్యతను మంత్రి శ్రీధర్‌బాబు తీసుకుంటారు. ఆధారాలు, సంతకాలతో అసెంబ్లీలో చర్చకు వస్తా. కేసీఆర్ సిద్ధమా?ఒకరోజు గోదావరి జలాలు, రెండో రోజు కృష్ణా జలాలపై చర్చిద్దాం. గతంలో సంతకాలు చేసిన కాగితాలు అసెంబ్లీ ముందు ఉంచుతా' అని సీఎం అన్నారు.రైతునేస్తం సభలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి కేసీఆర్ ను ఉద్దేశించి ఘాటైన వ్యాఖ్యలు చేశారు. 2016లో బానకచర్లకు పునాది వేసింది కేసీఆరే అని.. రోజమ్మ రొయ్యల పులుసు తిని నీళ్లు అప్పగించింది ఎవరని సీఎం రేవంత్ ప్రశ్నించారు. ఎవరు తెలంగాణకు ద్రోహం చేశారో చర్చిద్దామంటూ సవాల్ విసిరారు. మా పాలన, మీ పాలనపై కేసీఆర్ చర్చకు సిద్ధమా అని ప్రశ్నించారు. కృష్ణానదిపై కేసీఆర్ ఏ ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తి చేయలేదని అన్నారు. గోదావరి బనకచర్ల విషయంలో తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని.. చంద్రబాబుతో ఉండేవాడిని అయితే.. అక్కడే ఉండేవాడినని అన్నారు. బనకచర్లపై అసెంబ్లీలో చర్చకు కేసీఆర్ సిద్ధమా అని ప్రశ్నించారు సీఎం రేవంత్. అసెంబ్లీకి వచ్చి చర్చలో పాల్గొనే దమ్ము కేసీఆర్ కు ఉందా అని అన్నారు. నీటి హక్కుల విషయంలో తెలంగాణకు మరణశాసనం రాసిందే కేసీఆర్ అని మండిపడ్డారు.

## కెసిఆర్ కనుసన్నల్లోనే ఫోన్ ట్యాపింగ్

హైదరాబాద్: దమ్ము, ధైర్యం లేక తమ ఫోన్లను ట్యాపింగ్ చేశారని ఎంపి ఈటల రాజేందర్ మండిపడ్డారు. బిఆర్ఎస్ హయాంలో తమ ఫోన్లు ట్యాప్ చేశారని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ వల్ల రాష్ట్రంలో భాజపా చాలా చోట్ల ఓడిపోయిందని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ..ఫోన్ ట్యాపింగ్ కేసులో దర్యాప్తు నత్తనడక సాగుతోందని, బిజెపి, కాంగ్రెస్ మధ్య లోపాయికారి ఒప్పందం ఉందని విమర్శించారు. అందుకే ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తులో వేగం లేదని అన్నారు. ప్రభాకర్ రావు నిబంధనలు అతిక్రమించి మాజీ సిఎం కెసిఆర్ కోసం పని చేశారని ఈటల రాజేందర్ ఆరోపించారు. ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు ఎవరి ఆదేశాలతో ఫోన్లు ట్యాపింగ్ చేశారని మల్కాజిగిరి భాజపా ఎంపీ ఈటల రాజేందర్ ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ ముందు వాంగ్మూలం ఇచ్చిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. 'మా పార్టీ నాయకుల మధ్య జరిగిన సంభాషణను కూడా కాల్ డేటాలో చూపించారు. హుజూరాబాద్‌లో, 2023లో గజ్వేల్‌లో పోటీ చేసినప్పుడు దుర్మార్గమైన పద్ధతిలో నా ఫోన్ ట్యాప్ చేశారు. మునుగోడు ఉప ఎన్నిక వచ్చినప్పుడు మేం.. ఎవరితో మాట్లాడుతున్నాం, ఏం చేస్తున్నామనేది ట్యాపింగ్ ద్వారా తెలుసుకున్నారు. ధైర్యంగా ఎదుర్కోలేని వారే ఇలాంటి అక్రమాలకు పాల్పడతారని మండిపడ్డారు. ప్రభాకర్‌రావు ఐపీఎస్ అధికారి కాదు. అయినా, ఎస్ఐబీ చీఫ్‌గా నియమించారు. విశ్రాంత అధికారిని అక్రమంగా నియమించారు. మార్గదర్శకాలను తుంగలో తొక్కారు. ఫోన్లు ట్యాప్ చేయడం ప్రజాస్వామ్య విరుద్ధం. జడ్జిలు, మంత్రులు, పార్టీ ముఖ్యనేతల ఫోన్లు ట్యాప్ చేశారు. గతంలో ఇంటెలిజెన్స్ మొత్తం కేసీఆర్ వద్దే ఉండేది. కాళేశ్వరంపై కమిటీ నివేదికను ఇంకా బయటపెట్టలేదు. ఫోన్ ట్యాపింగ్‌పై విచారణ కమిషన్ వేసి ఏడాదిన్నర కావొస్తుంది. భారాస, కాంగ్రెస్ లాలూచీపడకపోతే విచారణ నివేదికలు ఎందుకు భయటపెట్టడంలేదో సీఎం రేవంత్‌రెడ్డి సమాధానం చెప్పాలని ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో తన రెండు ఫోన్లు ట్యాప్ చేశారని సిట్ అధికారులు చెప్పారని భాజపా నేత ప్రేమేందర్ రెడ్డి మీడియాకు వెల్లడించారు. రాజకీయ పార్టీ నేతలు, ఉద్యమకారులు, జర్నలిస్టులు, సినీ ప్రముఖుల ఫోన్ కాల్స్ వినడం దారుణమన్నారు. 'భాజపాను దెబ్బతీయడానికే ఫోన్ ట్యాపింగ్‌కి పాల్పడ్డారు. ఫోన్ ట్యాపింగ్‌పై కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి స్థాయిలో విచారణ జరపాలి. బాధితులు వేల సంఖ్యలో ఉన్నారు. కానీ, కొద్ది మందిని మాత్రమే సాక్షులుగా పిలుస్తున్నారు. దేశ రక్షణ, భద్రత కోసం చేయాల్సిన ఫోన్ ట్యాపింగ్‌ను రాజకీయం కోసం వాడుకున్నారు.

## గాంధీభవన్‌లో వాడీవేడిగా పిఏసి సమావేశం



హైదరాబాద్: గాంధీ భవన్ లో మంగళవారం పీఏసీ మీటింగ్ వాడీవేడిగా జరిగింది. తెలంగాణ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ చీఫ్, సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టీ విక్రమార్కతో పాటు మంత్రులు, పీసీసీ కార్యవర్గం పాల్గొన్న ఈ సమావేశంలో కీలక అంశాలపై చర్చించారు. ఈ మీటింగ్ లో ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికలు, పార్టీ నిర్మాణంపై చర్చించినట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. బూత్ లెవెల్ నుంచి పార్టీ పటిష్టతకు పని చేయాలని.. అందుకు స్పష్టమైన కార్యాచరణతో ముందుకు వెళ్ళాలనీ పీసీసీ కి సూచన చేసినట్లు తెలిపారు. ఏడాదిన్నర కాలంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలపై చర్చించామని అన్నారు. ఈ కాలాన్ని గో÷-డలెన్ పీరియడ్ గా పీఏసీ అభినందనలు తెలిపిందని చెప్పారు. పంట నష్ట పరిహారాన్ని గత ప్రభుత్వం పదేళ్ళు పట్టించుకోలేదని.. కానీ ప్రజా పాలనలో రైతులకు పంట నష్టపరిహారం ఇచ్చామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు, సన్నబియ్యం పథకాలు అమలు చేస్తున్నామని.. ఈ ప్రభుత్వ పథకాలు ఇంటింటికి తీసుకెళ్లాలని నిర్ణయించినట్లు తెలిపారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళు గా రెండింటిని సమంగా ముందుకు తీసుకెళ్తున్నామని భట్టీ తెలిపారు.

పీఏసీ మీటింగ్ లో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు సంబంధించిన సన్నాహాలను తెలంగాణ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షీ నటరాజన్ అడిగి తెలుసుకున్నారు. ఉప ఎన్నికపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ ఉప ఎన్నికలో కచ్చితంగా గెలవాల్సిందేనని ఆమె సూచించారు. జూబ్లీహిల్స్ ఎన్నికల కోసం గ్రేటర్ పరిధిలోని నాయకులందర్నీ సమన్వయం చేయాల్సిందిగా మంత్రి పొన్నం ప్రభాకర్ కు బాధ్యతలు అప్పగించారు.

జూబ్లీహిల్స్ బై ఎలక్షన్స్ కు ఎవరిని నియమిస్తున్నారని అడిగిన ప్రశ్నకు.. ఇంకా అభ్యర్థిని ఖరారు చేయలేదని సీఎం రేవంత్ చెప్పారు. ఈ సందర్భంగా అభ్యర్థి ఎంపికపై ఎవరూ మాట్లాడకూడదని ఆదేశించారు. పార్టీ నిర్ణయించి అభ్యర్థిని ప్రకటించే వరకు ఎవరూ కామెంట్స్ చేయొద్దని సూచించారు.

పీఏసీ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికలపై హాట్ హాట్ గా చర్చ జరిగింది. వీలైనంత త్వరగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని మంత్రులు కోరారు. స్థానిక ప్రజాప్రతినిధులు లేకపోవడంతో తమపై ఒత్తిడి పెరుగుతుందని చెప్పారు. ప్రతి చిన్న పనికి మంత్రుల వద్దకు రావడంతో పని భారం పెరుగుతుందని తెలిపారు. వీలైనంత త్వరలో స్థానిక ఎన్నికలు నిర్వహిద్దామని.. పార్టీ బలోపేతం, స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు బాధ్యతలు మంత్రులు తీసుకోవాలని ఈ సందర్భంగా సీఎం సూచించారు.

జాతీయ దినపత్రిక Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020
ఉదయం న్యూస్

## సంపాదకీయం

# హమ్మయ్య యుద్ధం ముగిసింది !

ఇది యుద్ధాల కాలం. ఎవరు ఎప్పుడు ఎవరిపై దాడి చేస్తారో తలియని కాలమిది. ఉక్రెయిన్ రష్యాల మధ్య మాత్రం యుద్ధం ఇంకా కొనసాగుతోంది. గత నాలుగైదేళ్లుగా పరస్పరం ఆయుధాలతో తలపడుతూనే ఉన్నారు. ఇజ్రాయిల్ పాలస్తీన మధ్య యుద్ధం నిరంతరంగా సాగుతూనే ఉంటుంది. ఈ క్రమంలో భారత్‌లో ఉగ్రవాదుల దాడికి ప్రతీకారంగా భారత్ పాక్‌లోని ఉగ్రస్థావరాలపై దాడి చేసింది. కానీ పాక్ ప్రతిగా ఇండియాపై దాడికి తెగించింది. దీంతో భారత్ ధీటుగా స్పందించి, పాక్ రెక్కలు విరిచింది. దీంతో దిక్కుతోచని పాక్ కాళ్ల బేరానికి వచ్చింది. యుద్ధం ఆపాలన్న వినితపై మరోమాట లేకుండా భారత్ కాల్పుల విరమణకు అంగీకరించింది. దీంతో జరగాల్సిన యుద్ధం ఆగిపోయింది. అయితే ఈ యుద్ధాన్ని తానే ఆపించానని ప్రగల్భాలు పలికిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు భంగపాటు తప్పలేదు. కాల్పుల విరమణలో ట్రంప్ పాత్ర లేదని ప్రదాని మోడీ తేల్చేశారు. ఇకపోతే ఇది ముగిసిన కొన్నాళ్లకే ఇజ్రాయిల్ ఇరాన్‌పై దాడి చేసింది. ఇరాన్ కూడా ప్రతిదాడులతో తెగబడింది. చివరకు అమెరికా కూడా రంగంలోకి దిగి ఇరాన్‌పై ప్రతాపం చూపింది. చివరకు పక్షం రోజులకు కాల్పుల విరమణకు ఇరు దేశాలు అంగీకరించాయి. ఇక్కడా తానే యుద్ధాన్ని ఆపాలని కోరినట్లుగా ట్రంప్ ప్రకటించారు. మొత్తంగా పశ్చిమాసియాలో యద్ధభయం ముగిసింది. లేకుంటే చమురు ధరలపై విపరీత ప్రభావం పడేది. అలాగే ప్రపంచ ఆర్థిక వ్యవస్థపైనా ఇది ప్రభవం చూపేది. ఆయుధ సంపత్తి కలిగిన దేశాలు తమ ఆయుధానలు పరీక్షించు కోవడానికి ఇలాంటి ప్రయత్నాలు చేస్తున్నాయి. రష్యా దాడులు మాత్రం ఆపడంలేదు. ఉక్రెయిన మాదేనంటూ రష్యా అధ్యక్షుడు పుతిన్ ప్రకటన చేశాడు. నిజానికి ఆయా దేశాల నేతల యుద్ధకాంక్షల వల్ల సామాన్యులు నలిగి పోతున్నారు. పూర్వం కూడా రాజులు ఇలాగే నిరంతరంగా యుద్ధాలతో కాలం గడిపేవారు. రాజ్యాలను కొల్లగొట్టేవారు. ఇప్పుడు మరో రూపంలో సామ్రాజ్యవాదం కొనసాగుతోంది. తమ పెత్తనాన్ని అంగీకరించడం లేదన్న ఏకైక కారణంతో ఉక్రెయిన్‌పై రష్యా దాడికి తెగించింది. ఇరాన్ అణ్వస్త్ర ప్రయోగాలు చేస్తోందన్న కారణంతో ఇజ్రాయిల్, అమెరికాలు దాడికి తెగించాయి. ఈ దాడలతో ఇరాన్‌కు జరగాల్సిన నష్టం జరిగింది. అయితే పెద్దన్న పాత్రను పదిలపర్చుకోవాలన్న అమెరికా ఈ తరహా దాడులను ప్రోత్సహించడం సరికాదు. ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధంలో, పరోక్షంగా అన్నీతానై ఇజ్రాయెల్‌తో కథనడిపించిన అమెరికా, ప్రత్యక్షంగా దిగాలా వద్దా అన్న నిర్ణయాన్ని ఓ రెండువారాల్లో తీసుకుంటానని ట్రంప్ ప్రకటించాడు. జి7 సదస్సు నుంచి అర్థాంతరంగా అమెరికా చేరుకున్నారు. వచ్చీ రాగానే పథక రచన చేసి గత ఆదివారం ఇరాన్‌పై బాంబుల వర్షం కురిపించారు. అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో తనను తాను యుద్ధవ్యతిరేకిగా ప్రచారం చేసుకున్న ట్రంప్ స్వయంగా యుద్ధానికి సై అన్నాడు. అయితే ఇరాన్ దెబ్బతినడంతో ఇక లాభం లేదనుకుని యుద్ధాన్ని ముగిస్తున్నట్లుగా ప్రకటించారు. అమెరికా నిరంతర యుద్ధాల్లో మునిగితేలడంతో ప్రపంచంలో అశాంతి చెలరేగిందంటూ ఆరోపిస్తూ వచ్చిన ట్రంప్ , తాను అధికారంలోకి రాగానే అన్ని యుద్ధాలనీ ఆపేసి ప్రపంచానికి శాంతినిస్తానన్నాడు. ఆర్నెల్లకాలంలోనే ఆయన తన అసలు రంగును బయటపెట్టాడు. ఆదివారం తెల్లవారుజామున ఏడు బి2 స్పిరిట్ బాంబర్లు ఇరాన్‌లోకి ప్రవేశించి, మూడు అణుస్థావరాలమీద బంకర్ బస్టర్ బాంబులు కురిపించాయి. ఇజ్రాయెల్ చేద్దామనుకున్న పనిని తానే స్వయంగా పూర్తిచేశారు. ఫర్డో, నతాంజ్ పాటు, శుద్ధిచేసిన యురేనియంను భారీ ఎత్తున నిల్వచేసిన ఇసఫహాన్ అణుకేంద్రాన్ని నాశనం చేయడానికి అదనంగా సబ్‌మెరైన్లనుంచి ప్రయోగించిన టామాహాక్ క్రూయిజ్‌మిసైళ్ళను ఉపయోగించారని వార్తలు వచ్చాయి. బీటూ బాంబర్లు, వందలాది యుద్ధవిమానాలు, సబ్‌మెరైన్లతో సహా
సర్వశక్తులనూ వాడి అమెరికా జరిపిన ఈ దాడిలో ఇరాన్ అణుస్థావరాలు ధ్వంసమైపోయాయి. పూర్తిగా, సమూలంగా వాటిని తుడిచిపెట్టేసినట్టు ట్రంప్ ప్రకటించాడు. చివరకు ఫలితం తేలింది కనుక యుద్ధం ముగిస్తున్నట్లు ప్రకటించాడు. అణ్వస్త్రవ్యాప్తి నిరోధక ఒప్పందం ఎన్‌పిటీలో భాగస్వామి కాకుండా, భారీగా అణ్వాయుధాలు పోగేసుకున్న ఇజ్రాయెల్, ఆ ఒప్పందంమీద సంతకం చేసిన ఇరాన్ దగ్గర అణ్వాయుధాలు పోగుబడివున్నాయన్న ఆరోపణతో, ఇరాన్‌ను నిరాయుధం చేయడమే తన లక్ష్యంగా ప్రకటించి జూన్ 13న ఈ యుద్ధంలోకి దిగింది. కదనరంగంలోకి అమెరికా ప్రత్యక్షప్రవేశంతో ఆ మూడు అణుకేంద్రాలను నాశనం చేయడమనే లక్ష్యం పరిపూర్ణమైంది. అందుకే వెంటనే యుద్ధం ఆగిపోవాలి. ప్రపంచం ఇక కంటినిండా నిద్రపోవచ్చునని ప్రకటించి యుద్ధ విరమణను ప్రకటించేశాడు. అణుస్థావరాల నాశనంతో ఇరాన్ కాళ్ళబేరానికి వస్తుందని ట్రంప్ నమ్ముతున్నారు. శాంతిచర్చలకు, ఒప్పందాలకు కాలం చెల్లిందని, ఇక ప్రతీకారమే మిగిలిందని ప్రకటించిన ఇరాన్ కూడా శాంతిని కోరుకుంటూ యుద్ధ విరమణకు ముందుకు రావడం ఆహ్వానించదగ్గ పరిణామం. ఎందుకంటే ఇందులో ఎవరు పట్టుదలకు పోయినా మారణహోమం తప్పదు. ప్రతీకారం తీర్చుకుంటామని ఇరాన్ హెచ్చిరించినా ఆపని చేసే శక్తి లేదనే చెప్పాలి. దోహాలో ఉన్న అమెరికా స్థావరంపై దాడి చేసినా అది కూడా నామమాత్రమనే చెప్పుకోవాలి. ఇరాన్‌కు అత్యంత సమీపంలోనే అది గట్టిగాదెబ్బతీయగల దూరంలోనే అమెరికా స్థావరాలు అనేకం ఉన్నాయి. అయినా సాహసం చేయలేకపోయింది. హోర్ముజ్ జలసంధి మూతబడే ప్రమాదం ఉందంటూ వార్తలు రావడంతో స్టాక్‌మార్కెట్లు తలకిందులయ్యాయి. చమురుధరలు అమాంతంగా పెరిగాయి. ఎగబాకుతున్నాయి. ఇరాన్‌కు మాటసాయం చేస్తున్న దేశాలు ఆయుధాలతో ఆదుకుంటాయన్న నమ్మకం లేకుండా పోయింది. ఈ క్రమంలో ప్రపంచానికి ఇంధనాన్ని సమకూర్చే ఈ కీలకమైన ప్రాంతం యుద్ధజ్వాలల్లో కొనసాగడం సరికాదు. ఇదే ప్రపంచ దేశాలూ కోరుకున్నాయి. దీంతో ఎట్టకేలకు యుద్ధం ముగిసిందన్న ప్రకటన ప్రపంచ దేశాలకు ఊరటనిచ్చే అంశంగా చూడాలి.

# ఇరాన్-ఇజ్రాయిల్ మధ్యముగిసిన యుద్ధం

న్యూయార్క్: ఇరాన్-ఇజ్రాయెల్‌యుద్ధంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన జారీ చేశారు. యుద్ధం ముగిసిందంటూ ట్రంప్ పోస్ట్ పెట్టారు. కాల్పుల విరమణకు రెండు దేశాలు అంగీకరించాయని వెల్లడించారు. 24 గంటల్లో సీజ్ ఫైర్ అమలులోకి వస్తుందని చెప్పారు. 12 రోజుల యుద్ధానికి ఇది ముగింపు అని ప్రకటించారు. పశ్చిమాసియాలో ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య యుద్ధం తారాస్థాయికి చేరుకుంది. ఇరాన్ పై అమెరికా నుంచి తీవ్రస్థాయి దాడులు చేసిన వెంటనే మరుసటి రోజు ఇజ్రాయెల్ ఆ దేశంపై ముప్పేట దాడులు చేయడంతో ఇరాన్ విలవిలలాడిపోయింది. ఇజ్రాయెల్ చేసిన ఎదురుదాడులను ఇరాన్ ప్రతిఘటించింది. అత్యంత వ్యూహాత్మకంగా ఇజ్రాయెల్ సోమవారం ఇరాన్ సైన్యం ఇరానియన్ రెవెల్యూషనరీ గార్డ్స్ (ఐఆర్‌జి) ప్రధాన కార్యాలయంపై బాంబుల వర్షం కురిపించింది. మరో వైపు ఇరాన్‌లోని అత్యంత కీలకమైన ఎవిన్ ప్రిజన్‌ను కూడా ధ్వంసం చేసింది. ఇరాన్ తాజాగా ఇజ్రాయెల్‌పై ట్రూప్రామిస్ త్రీ పేరిట సైనిక చర్యకు దిగిందని సైనిక వర్గాలు తెలిపాయి. ఇజ్రాయెల్ నగరాలు జెరూసలెం, హాఫియా, టెల్ అవీవ్‌పై ఇరాన్ దాడులకు పాల్పడింది. ఈ క్రమంలో ఇరాన్ ,ఇజ్రాయెల్ యుద్ధం
ముగిసిందంటూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తన సోషల్ మీడియా 'ట్రూత్'లో మంగళవారం పోస్టు చేశారు. 'అందరికీ అభినందనలు. ఇజ్రాయెల్, ఇరాన్‌లు పూర్తి కాల్పుల విరమణకు అంగీకరించాయి. మరో ఆరు గంటల్లో చర్యలు ప్రారంభం కానున్నాయి. 12 గంటల్లో యుద్ధం అధికారికంగా ముగియనుంది. తొలుత ఇరాన్ కాల్పుల విరమణను ప్రారంభించనుంది. అనంతరం ఇజ్రాయెల్ దాన్ని అనుసరించనుంది. దీంతో 12 రోజుల యుద్ధానికి ముగింపు కార్డు పడనుంది. ఒక దేశం కాల్పుల విరమణ పాటించేప్పుడు మరో దేశం శాంతి, గౌరవంతో ఉండాల్సి ఉంటుంది. ప్రతిదీ సరిగ్గా జరుగుతుందనే భావిస్తున్నాను. ఇందు కోసం నేను రెండు దేశాలను అభినందించాలనుకుంటున్నాను. ఈ యద్ధం ఏళ్ల తరబడి కొనసాగి ఉంటే పశ్చిమాసియా నాశనమయ్యేది. కానీ అలా జరగలేదు. ఇక ముందూ అలా జరగదు. ఇజ్రాయెల్, ఇరాన్‌తో సహా మధ్యప్రాచ్యం, ప్రపంచ దేశాలతోపాటు అమెరికాకు దేవుడి దయ ఉంటుంది' అని ట్రంప్ పేర్కొన్నారు.

# ట్రంప్ ప్రకటనపై సానుకూలత

టెహ్రాన్: పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు క్షణక్షణానికో మలుపు తిరుగుతున్నాయి. ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య కాల్పుల విరమణకు ఒప్పందం జరిగినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించినప్పటికీ.. ఇంకా ఘర్షణలు కొనసాగాయి. ఈ క్రమంలోనే ఇరాన్ తాజాగా కీలక ప్రకటన చేసింది. ఇజ్రాయెల్‌తో కాల్పుల విరమణ ఒప్పందం మొదలైనట్లు అధికారికంగా ప్రకటించింది. ఈమేరకు టెహ్రాన్ అధికారిక మీడియా వెల్లడించింది. అటు ట్రంప్ కూడా దీనిపై స్పందించారు. 'కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి వచ్చింది. దయచేసి దాన్ని ఉల్లంఘించొద్దు' అని అమెరికా అధ్యక్షుడు తన ట్రూత్ పోస్ట్‌లో రాసుకొచ్చారు. ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరినట్లు ట్రంప్ వెల్లడించిన సంగతి తెలిసిందే. ఆ పక్రియ ఎలా జరగనుందనే దాన్ని కూడా ఆయన అందులో వివరించారు.'ఇప్పటినుంచి దాదాపు ఆరు గంటల తర్వాత ఇరాన్-ఇజ్రాయెల్ పరస్పరం తుదివిడత దాడులు పూర్తి చేసుకొని కాల్పుల విరమణ ఒప్పందానికి వస్తాయి.

# సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ లపై పని భారాన్ని తగ్గించాలి

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



రాష్ట్రవ్యాప్తంగా గ్రామ మరియు వార్డు సచివాలయాలలో విధులు నిర్వహిస్తున్న సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ లపై పని భారాన్ని తగ్గించి, ప్రమోషన్లను కల్పించాలని ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ఎంపీడీవోలకు వినతిపత్రాన్ని అందజేశారు.మంగళవారం రోజున రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మండల కేంద్రమైన తుగ్గలి లోని స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద వారు నిరసనను వ్యక్తం చేస్తూ రేషనలైజేషన్లో భాగంగా మిగులుగా చూపిన ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు పోస్టింగ్ ఎక్కడ ఇవ్వనున్నారు తగు విషయాలపై స్పష్టత ఇచ్చి ప్రమోషన్లను కల్పించాలి, ఇంజనీరింగ్ అసిస్టెంట్లను ఒక ఇంజనీరింగ్ విభాగానికి ఒక కేటాయించాలి,మూడు నోషనల్ ఇంక్రిమెంట్లను అందజేయాలని, సొంత మండలాలలో విధులు నిర్వహించడానికి అవకాశం
కల్పించాలని పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తుగ్గలి ఎంపీడీవో కార్యాలయం నందు ఏవో మహబూబ్ బాషా కు వారు వినతి పత్రాన్ని అందజేశారు.తాము అందజేసిన వినతి పత్రాన్ని పరిగణలోకి తీసుకొని ప్రభుత్వం వారు ఇంజనీరింగ్ అసిస్టెంట్ల సమస్యల పరిష్కారం కొరకు కృషి చేయాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తుగ్గలి మండల ఇంజనీరింగ్ అసిస్టెంట్లు,సచివాలయ ఇతర శాఖల ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధిని పారద్రోలెందుకు కట్టుదిట్టమైన చర్యలు

**ఉదయం న్యూస్ వనపర్తి**



వనపర్తి జిల్లా న్యూస్...
రెవెన్యూ సదస్సు సందర్భంగా వనపర్తి జిల్లాలో8059 దరఖాస్తులు వచ్చాయి. క్షయ వ్యాధిని పారద్రోలెందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నాం. ఈ సంవత్సరం వనమహోత్సవం సందర్భంగా 21 లక్షలు మొక్కలు నాటేఎందుకు కార్యచరణ ప్రణాళిక సిద్ధం వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి...భూభారతి చట్టం అమలులో భాగంగా వనపర్తి జిల్లాలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో జిల్లా వ్యాప్తంగా8059 దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని వాటిలో ఇప్పటికే 6000 పైగా దరఖాస్తులను ఆన్లైన్ లో నమోదు చేయడం జరిగిందని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నరు. (నేడే మంగళవారం) హైదరాబాద్ భాగ్యనగరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుండి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే రామకృష్ణారావు. వనమహోత్సవం. ఇందిరమ్మ ఇల్లు. ఎరువులనిల్వలు. ఆయిల్ ఫామ్ సాగు. భూ భారతి సీజనల్ వ్యాధులు నిర్మూలలపై సమీక్ష నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ తో పాల్గొన్న వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి వివరిస్తూ రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను ఆన్లైన్ లో నమోదు చేయడమే కాకుండా నోటీసులు జారీ చేసి దరఖాస్తులు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.



# కడప జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు .

**బద్వేలు ఉదయం ప్రతినిధి**

వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్, లండన్ వారు అందించిన సర్టిఫికెట్ సోమవారం సాయంత్రం రాష్ట్ర రాజధాని అమరావతిలో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు యూత్ సర్వీసెస్ చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి , జిల్లా ఎస్పీ ఇ.జి. అశోక్ కుమార్ తో కలిసి అందుకున్నారు.
యోగాంధ్ర 2025 కార్యక్రమంలో భాగంగా మే 21 నుండి జూన్ 21 వరకు వైఎస్ఆర్ కడప జిల్లా వ్యాప్తంగా యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహించిన విషయం తెలిసిందే. జూన్ 01న జిల్లా కేంద్రం లో వైఎస్ రాజారెడ్డి క్రికెట్ స్టేడియం నందు "ఫ్యామిలీ యోగ థీమ్" తో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఆధ్వర్యంలో యోగా కార్యక్రమం నిర్వహణకు గాను జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు సాధించారు.

# అప్కాబ్ ఎండితో కడప డిసిసిబి చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి భేటీ



**బద్వేలు ఉదయం ప్రతినిధి**

ఆప్కాబ్ ఎండి శ్రీనాథ్ రెడ్డిని విజయవాడలో మర్యాదపూర్వకంగా కలిసిన కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణరెడ్డి అనంతరం మంచూరు సూర్య నారాయణరెడ్డి ని శాలువా పూల బొకేతో సన్మానించిన ఆప్కాబ్ ఎండి శ్రీనాథ్ రెడ్డి



# మాట నిలుపుకున్న గ్రామ సర్పంచ్

**సమస్యలు పరిష్కారం చూపడమే.. ధ్యేయం... పాల్ దినకర్**

**కౌతాళం ఉదయం న్యూస్::**

13వ వార్డు నీళ్లు లేక బిస్మిల్లా సర్కిల్లో భారీగా నిరసన తెలిపారు. వెంటనే స్పందించిన గ్రామ సర్పంచ్ రెండు రోజుల్లో నీళ్లు ఇవ్వకపోతే గ్రామ సర్పంచ్ కు రాజీనామా చేస్తానని మాటిచ్చారు. 48 గంటలు గడపకు ముందే పైప్లైన్ వేసి నీళ్ల సమస్యలను పరిష్కరించారు. కాలనీవాసులు గ్రామ ప్రజలు గ్రామ సర్పంచ్ కపాల్ దినకర్ కు కృతజ్ఞతలు అభినందనలు తెలిపారు.

# ఆంధ్ర విద్యార్థి సంఘం రాష్ట్ర శాఖ పిలుపు



**ఉదయం న్యూస్ శిరివెళ్ల**


ఆంధ్ర విద్యార్థి సంఘం రాష్ట్ర శాఖ పిలుపుమేరకు %AVS% ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా డి.ఈ ఓ .గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఫీజుల పేరుతో దోపిడీ చేస్తున్న ప్రైవేట్ మరియు కార్పొరేట్ పాఠశాలల పైన చర్యలు తీసుకోవాలి. విద్యా హక్కు చట్టాన్ని కాలరాస్తున్న పాఠశాలల పైన చర్యలు తీసుకోవాలి. %AVS% ఆంధ్ర విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగరాజు, రాష్ట్ర కార్యదర్శి లక్కు కార్తీక్ మాట్లాడుతూ ప్రభుత్వ నియమ నిబంధనలకు వ్యతిరేకంగా జిల్లావ్యాప్తంగా ప్రైవేట్ మరియు కార్పొరేట్ పాఠశాలల్లో అధిక ఫీజులు వసూలు చేస్తూ షాపింగ్ మాల్ తలపించే విధంగా పాఠశాల ఆవరణంలోనే పుస్తకాలు యూనిఫామ్ లు బెల్టు షూ అమ్ముతూ పాఠశాలను వ్యాపార కేంద్రాలుగా మార్చి దందా కొనసాగిస్తున్నటువంటి ప్రైవేట్ మరియు కార్పొరేట్ పాఠశాలల పైన చర్యలు తీసుకోవాలని విద్యార్థుల పక్షాన విద్యార్థుల తల్లిదండ్రుల పక్షాన ఆంధ్ర విద్యార్థి సంఘం మంగళవారం నాడు డి. ఈ .ఓ. గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు అజయ్ సోషల్ మీడియా కన్వీనర్ లతీఫ్ మరియు లోకేష్ ఆంధ్ర విద్యార్థి సంఘం కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉదయం న్యూస్

# బద్వేలు మునిసిపల్ కమిషనరకు సమ్మె నోటీసు ఇచ్చిన మున్సిపల్ యూనియన్ ప్రతినిధులు.

**కార్మిక హక్కులను హరించే లేబర్ కోడ్స్ రద్దు చేయాలి.**

**జూలై 09న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి.**



బద్వేలు ఉదయం ప్రతినిధి

కార్మిక వర్గాన్ని బానిసలుగా మార్చే 4 లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని, కాంట్రాక్ట్ -ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని తదితర డిమాండ్ల సాధనకై కేంద్ర కార్మిక సంఘాల పిలుపుమేరకు 2025 జూలై 09వ తేదీన జరుగుతున్న దేశవ్యాప్త సమ్మెలో పాల్గొనుటకై మున్సిపల్ కమిషనర్ వి.వి నరసింహారెడ్డికి బద్వేలు మున్సిపల్ వర్కర్స్అ ఎంప్లాయిస్ యూనియన్(సిఐటియు) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సమ్మె నోటీసును మంగళవారం అందించారు

ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాసులు మాట్లాడుతూ భారతదేశంలో స్వతంత్రం రాక పూర్వమే బ్రిటీష్ కాలం లోనే ప్రాణ త్యాగాలు చేసి పోరాడి సాధించుకున్న ట్రేడ్ యూనియన్ చట్టం-1926, వర్క్ మెన్ కంపెన్సేషన్ యాక్ట్-1923, వేతనాల చెల్లింపు చట్టం-1935 తో సహా కనీస వేతనాల చట్టం-1948, బోనస్, గ్రాట్యూటీ, ఈపీఎఫ్, ఈఎస్ఐ వంటి 29 చట్టాలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్ గా మార్చివేసిందని,ఈ లేబర్ కోడ్స్ వలన సంఘము పెట్టుకునే హక్కును, సమ్మె హక్కును నిర్వీర్యం చేస్తున్నాయని,ఉద్యోగ విధానంలో ఫిక్స్ డ్ టర్మ్ ఎంప్లాయిమెంట్ విధానం ద్వారా ఉద్యోగ భద్రత లేకుండా కార్మికులను బానిసలుగా మార్చి వేస్తాయని,వేతనాల కోసం బేరసారాలాడే హక్కులను కార్మికులు కోల్పోతారని, ఇంతటి ప్రమాదకరమైన లేబర్ కోడ్స్ ను వెంటనే రద్దు చేయాలని,మన రాష్ట్రంలో ఆప్కాస్ సంస్థను రద్దుచేసి ప్రైవేట్ ఏజెన్సీలకు కార్మికులను అప్పగించాలనే రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించుకొని, మునిసిపల్ పారిశుద్ధ్యం, ఇంజనీరింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, ఇంజనీరింగ్ ,ఎన్.ఎం.ఆర్, డైలీ వేజ్, కోవిడ్, క్లాప్ డ్రైవర్లకు జీవో ఎంఎస్ నెంబర్ 36 తేదీ:-01-03-2024 ప్రకారం జీతాలు పెంచి చెల్లించాలని, వయో పరిమితిని ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే 62 సంవత్సరాల కు పెంచాలని, గత రాష్ట్రవ్యాప్త 17 రోజుల సమ్మె కాలపు ఒప్పందాలైన రిటైర్మెంట్ బెనిఫిట్స్, ఎక్స్ గ్రేషియా పెంపు, దహన సంస్కారాలకు 15 వేల నుండి 20వేలకు పెంపు, సంక్షేమ పథకాల అమలు, మున్సిపల్ స్కూల్ స్వీపర్స్ కు కనీస వేతనాల అమలు, పర్మినెంట్ ఉద్యోగులకు డిఏ, సరెండర్ లీవ్ ల బకాయిల చెల్లింపు, సిక్కు డెత్ మరియు రిటైర్మెంట్ పోస్టుల భర్తీలో కుటుంబ సభ్యులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని మరియు తదితర డిమాండ్ల పరిష్కారానికై 2025 జూలై 09వ తేదీ కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు దేశవ్యాప్త సమ్మె నిర్వహిస్తున్నామని ఇప్పటికైనా కేంద్ర -రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక సంఘ నాయకుల్ని చర్చలకి ఆహ్వానించి సమ్మె నివారణ చర్యలు చేపట్టాలని లేనిపక్షంలో సమ్మె మూలంగా ప్రజానీకానికి ఎదురయ్యే ఇబ్బందులకు అసౌకర్యానికి కేంద్ర -రాష్ట్ర ప్రభుత్వాలే బాధ్యత వహించాలని హెచ్చరించారు.

# పాడేరు ఐటీడీఏ వద్ద 27.న ధర్నా జయప్రదం చేయండి

**హౌసింగ్ బకాయి సొమ్ము రూ . 21 కోట్లు54 లక్షలు విడుదల చేయాలి.**

**సాగిన చిరంజీవి డిమాండ్**



చింతపల్లి /అరకులోయ ఉదయం న్యూస్ ,/

చింతపల్లి మండలం లోతుగడ్డ పంచాయతీ పంచాయతీ పిసురు మామిడి విలేజ్ లో. పీఎం జన్ మన్ హౌసింగ్ లబ్ధిదారులకు కరపత్రాలు పంచుతూ నిరసన తెలియజేశారు . ఆదివాసి గిరిజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి సాగిన చిరంజీవి .మాట్లాడుతూ. పీఎం (ప్రధానమంత్రి) జన్ మన్ స్కీం 2023న భారత ప్రభుత్వం ప్రారంభించింది ఈ స్కీం అల్లూరి సీతారామరాజు జిల్లాలో అత్యంత వెనుకబడిన పివిటిజి తెగల జీవన ప్రమాణాలు మెరుగుపరచడానికి పక్క గృహాలు మంజూరు చేస్తూ ఆర్థిక సాయం అందిస్తామని ప్రభుత్వం ప్రకటన చేసింది. ఇల్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు బకాయి సొమ్ము రూ. 21 కోట్లు 54 లక్షల రూపాయలు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ జూన్ 27న పాడేరు ఐటిడిఏ వద్ద నిర్వహించే ధర్నాకు పీఎం జన్ మన్ లబ్ధిదారులు తరలిరావాలని ఆదివాసి గిరిజన సంఘం పిలుపునిస్తుంది అని అన్నారు. ఇల్లు .తాగునీరు. రోడ్డు. విద్యుత్. విద్య. వైద్యం. అనేది ప్రాథమిక హక్కు. కేంద్ర .రాష్ట్ర ప్రభుత్వాలు వీటిని విస్మరించి ఆదివాసి ప్రాంతంలో ఉన్న సహజ వనరులను దోచుకుపోవడంలో ఉన్న సరదా ఆదివాసి ప్రజల పట్ల లేదు. అని ఆవేదన వ్యక్తం చేశారు .అత్యంత మారుమూల ప్రాంతంలో నివసిస్తున్న వేలాది మంది పి వి టి జి తెగలకు కనీస వసతులు అందని ద్రాక్షగా మారింది. నేటికీ పాడేరు ఐటీడీఏ పరిధిలో 700 గ్రామాలకు కనీస రోడ్డు సౌకర్యం లేక వైద్యం కోసం డోలిమూతలే శరణ్యం . ఆదివాసి గిరిజన సంఘం అనేకమార్లు నిర్వహించిన పోరాట ఫలితంగా పివి టీజీ తెగలకు పీఎం జన్ మన్ స్కీం ను ప్రభుత్వం ప్రకటించింది. ఇది ఆదివాసుల విజయం. 18 .753 మంది లబ్ధిదారులకు రూ. 21 కోట్ల బకాయి సొమ్ము వెంటనే చెల్లించాలి. పాడేరు ఐటిడిఏ పరిధిలో సుమారు 28,570 వేలమంది పివిటి జిల్లాకు ఇల్లు మంజూరు చేశారు ఒక్కొక్కరికి రూ.3.39 లక్షల రూపాయలు ప్రభుత్వమే కేటాయించింది. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఇల్లు నిర్మాణానికి ప్రభుత్వం ని ధులు పెంచకపోవడంతో పివిటిసి తెగలు తీవ్రమైన అప్పులు పాలయ్యారు. ఇల్లు నిర్మాణ బకాయి సొమ్ము రూ. 21 కోట్లు 54 లక్షలు రూపాయలు ప్రభుత్వం చెల్లించకపోవడం వల్ల ఇల్లు నిర్మాణం పూర్తి కాలేదు. వర్షాలకు చలి తీవ్రతకు లబ్ధిదారులు తీవ్రమైన ఇబ్బందికి గురవుతున్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి బకాయి సొమ్మును వెంటనే చెల్లించాలని కోరుతూ జూన్ 27న పాడేరు ఐటిడిఏ వద్ద ధర్నాకు వేలాదిమంది పీఎం జన్ మన్ లబ్ధిదారులు తరలి రావాలని ఆదివాసి గిరిజన సంఘం పిఎం జన్ మన్ లబ్ధిదారులకు పిలుపునిస్తుంది అర్హులైన పేదలందరికీ ఇల్లు మంజూరు చేయాలని 10 లక్షల రూపాయల కు ఇల్లు నిర్మాణం కాస్ట్ పెంచాలని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నది అని అన్నారు.

డిమాండ్స్

పీఎం జన్ మన్ లబ్ధిదారులకు బకాయి సొమ్ము 21 కోట్లు 54 లక్షల రూపాయలువెంటనే విడుదల చేయాలి.పీఎం జన్ మన్ లబ్ధిదారులకు ఇల్లు నిర్మాణానికి పెరిగిన ధరలకు అనుగుణంగా ఒకరికి రూ. 10 లక్షల రూపాయలకు. పెంచాలి. అర్హులైన పివిటిది తెగలకు పేద గిరిజనులకు ఇల్లు మంజూరు చేయాలి. పీఎం జన్ మన్ లబ్ధిదారుల నుండి అక్రమ అవినీతికి పాల్పడుతున్న హౌసింగ్ శాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలి. ఇల్లు లేని గిరిజనులకు ఇల్లు స్థలం మంజూరు చేయాలి పట్టా.ఇవ్వాలి. ఈకార్యక్రమానికి జన్ మన్ లబ్ధిదారులు

పాంగి సత్తిబాబు. పాంగి కొర్ర రవి. పాంగి అప్పలమ్మ. వంతల మేరీ కుమారి . పాంగి రాజు. పాంగి దేవరాజు . కొర్ర లింగరాజు . గేమ్మెల వీరబాబు. తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో భారీగా తగ్గబోతున్న ఎంపీటీసీ స్థానాలు.. కారణమిదే..!!

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్




తెలంగాణలో త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు రేవంత్ సర్కార్ కసరత్తు చేస్తుంది. ఎన్నికల నిర్వహణకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి.
ప్రభుత్వం ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయడమే ఆలస్యం అని రాష్ట్ర ఎన్నికల సంఘం తెలిపింది. జులై చివరి నాటికి లేదంటే ఆగస్టు మొదటి వారానికి, స్థానిక సంస్థల్లో కొత్త పాలకమండలి కొలవు దీరనుందని అధికారులు చెబుతున్నారు. ఇక గ్రామాల్లో స్థానిక సంస్థల ఎన్నికల సందడి అప్పుడే మొదలయ్యింది. ఇదిలా ఉంటే తాజాగా ఒక ఆసక్తికర వార్త ప్రచారం అవుతుంది. ఇంతకు అది ఏంటంటే.. తెలంగాణలో ఎంపీటీసీ స్థానాలు తగ్గబోతున్నాయట. ఆ వివరాలు:
తెలంగాణ రాష్ట్రంలోని 566 జెడ్పీటీసీ, ఎంపీపీ స్థానాలకు ఎలక్షన్ నిర్వహించేందుకు పంచాయత్ రాజ్ శాఖ రెడీ అవుతోంది. దీనికి సంబంధించి తుది జాబితా ఖరారు చేసింది. ప్రస్తుతం ఎన్నికల నిర్వహణ, రిజర్వేషన్ల అమలు వంటి అంశాలను ఓ కొలిక్కి తెచ్చే పనిలో బిజీగా ఉంది. దీనితో పాటుగా.. తెలంగాణలో ఎంపీటీసీల స్థానాల సంఖ్యను కూడా ఫైనల్ చేయనున్నారు అధికారులు. ఇప్పటి వరకు తెలంగాణలో 5,817 ఎంపీటీసీ స్థానాలు ఉండగా ఇప్పుడు ఆ సంఖ్య తగ్గనుందని అధికారులు స్పష్టం చేస్తున్నారు.
తెలంగాణలో ఎంపీటీసీ స్థానాలు తగ్గనున్నాయిని అధికారులు తెలుపుతున్నారు. ఇటీవల రాష్ట్రంలో కొత్త మున్సిపాలిటీలు ఏర్పాటు చేయడమే ఇందుకు కారణం అంటున్నారు. అంతేకాక కార్పొరేషన్ సమీపంలోని గ్రామాలను వాటిల్లోనే విలీనం చేశారు. దీంతో పాటుగా మేడ్చల్ జిల్లా మొత్తాన్ని అర్బన్ ప్రాంతంగా మార్చడమే కాక, ఔటర్ రింగ్ రోడ్డు లోపలి మండలాలన్నింటిని మున్సిపాలిటీలుగా మార్చారు. దీంతో ఎంపీటీసీ సభ్యుల సంఖ్య తగ్గనుందని అధికారులు తెలుపుతున్నారు.
ఇదిలా ఉంటే 2019లో 32 జిల్లా పరిషత్ ఛైర్మన్లు, 539 జెడ్పీటీసీ, ఎంపీపీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించారు. కానీ ఈ సారి మాత్రం 31 జిల్లా పరిషత్, 566 జెడ్పీటీసీ, ఎంపీపీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించబోతున్నారు. ఇక తాజా జాబితా ప్రకారం చూసుకుంటే రాష్ట్రంలో అత్యధికంగా నల్లగొండ జిల్లాలో 33 జెడ్పీటీసీ స్థానాలు ఉండగా, ఆ తర్వాత స్థానంలో నిజామాబాద్ ఉంది. ఇక్కడ 31 జెడ్పీటీసీ స్థానాలున్నాయి.ఆ తర్వాత సంగారెడ్డి, సిద్దిపేట జిల్లాల్లో 26, కామారెడ్డిలో 25 జెడ్పీటీసీ స్థానాలు ఉన్నాయి. అతి తక్కువ జెడ్పీటీసీ స్థానాలు ఉన్నది. మంత్రి సీతక్క సారధ్యం వహిస్తోన్న ములుగు జిల్లాలో. ఇక్కడ కేవలం 10 జెడ్పీటీసీ స్థానాలే ఉన్నాయి. ఇక త్వరలోనే వీటికి ఎన్నికలు నిర్వహించేందుకు రెడీ అవుతున్నారు. అలానే స్థానిక సంస్థల ఎన్నికలకు కూడా త్వరలోనే నోటిఫికేషన్ విడుదల కానుంది.

# కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి.




ఉదయం న్యూస్ వనపర్తి

స్థానిక సంస్థలు ఎన్నికల అంటే భయపడుతున్న కాంగ్రెస్కోర్టు మొట్టికాయలు వేసిన ప్రభుత్వానికి చలనం లేదు. మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదేశాల మేరకు మండల నాయకులు ఈరోజు దత్తాయిపల్లె,చందాపూర్, సవాయిగూడెం గ్రామాలలో పర్యటించి నాయకులను,ప్రజలను స్థానిక సంస్థల ఎన్నికల కోసం సిద్ధం చేశారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారం కోసం ఇచ్చిన హామీలకు తిలోదకాలు ఇచ్చిందని ఆరోపించారు. సన్నాలకు ఇచ్చే బోనస్ బంద్,ఇందిరమ్మ జాతీయ భరోసా బంద్,రాజీవ్ యువవికాసం అమలుకాక ముందే బంద్,ఇలా కాంగ్రెస్ పాలనలో సంక్షేమ పథకాల బంద్
జరుగుతుందని అన్నారు. యాదవులు గొర్రెలను తోలుకొచ్చి గాంధీ భవన్ ముట్టడి చేశారంటే ప్రజల వ్యతిరేకత అర్థమౌతుంది. ప్రజలను వంచించిన కాంగ్రెస్ పార్టీకి బై బై చెప్పి సంక్షేమ పథకాలు అమలు చేసే బి.ఆర్.ఎస్ పార్టీనీ గెలిపించి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నాయకత్వాన్ని బలపరుద్దాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కే మాణిక్యం, రైతు సమితి అధ్యక్షులు నరసింహ,డేగ మహేశ్వర్ రెడ్డి, చిట్యాల రాము పాల్గొన్నారు

# నేరేడు పండు షుగర్ పేషెంట్స్ కు ఆరోగ్య ప్రదాయని



**డాక్టర్ ఎండి. తిరుపతిరావు అన్నారు. కరీంనగర్**

కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్

చాలా కాలంగా కడుపులో
పేరుకుపోయిన మలినాలను
బయటకు పోవటానికి నేరేడు పండ్లను
తినటం మంచిది.
పేగుల్లో చుట్టుకు పోయిన వెంట్రుకలకు కోసేసి
బయటికి పంపే శక్తి నేరేడు పళ్ళకు ఉంటుంది
నేరేడు పండ్లు శరీరానికి చలవ చేస్తాయి.
దీర్ఘకాల వ్యాధుల నివారణకు నేరేడు పండ్లను
తినటం వలన రోగ నిరోధకశక్తి పెరుగుతుంది.
వ్యాధి తీవ్రతను తగ్గిస్తుందిమూత్ర సంబంధ
సమస్యల నుండి ఉపశమనాన్ని కలిగిస్తుంది.
నీరసం, నిస్సత్తువ ఉన్న వారు నేరేడు పండును
తింటే తక్షణ శక్తి వస్తుందివెన్నునొప్పి, నడుం
నొప్పి, మోకాళ్ల నొప్పులు, నయం అవుతాయి.
జిగట విరేచనాలతో బాధపడే వారికి నేరేడు
పండ్ల రసాన్ని రెండు నుంచి మూడు చెంచాల
చొప్పున ఇవ్వాలి. రోగికి శక్తితోపాటు పేగుల
కదలికలు నియంత్రణలో ఉంటాయి.
కాలేయం పనితీరు క్రమబద్ధీకరించడానికి లేదా
శుభ్రపరచడానికి నేరేడు దివ్యౌషధంలా
పనిచేస్తుందని కొన్ని అధ్యయనాలు తేల్చాయి అని
డాక్టర్ ఎండి. తిరుపతిరావు అన్నారు.

ఈ పండులోని యాంటీ ఆక్సిడెంట్లు
మెదడుకు, గుండెకు ఔషధంగా
పనిచేస్తాయి.
జ్వరంగా ఉన్నపుడు ధనియాల
రసంలో నేరేడు రసం కలిపి
తీసుకుంటే శరీర తాపం
తగ్గుతుందిట.
మూత్రం మంట తగ్గడానికి
నిమ్మరసం, నేరేడు రసం రెండు
చెంచాల చొప్పున నీళ్లలో కలిపి తీసుకోవాలి.
పిండి పదార్థాలు, కొవ్వు భయం ఉండదు కనుక
నేరేడు పండ్లను అధిక బరువు ఉన్నవారు..
మధుమేహం రోగులు సైతం వీటిని రోజుకు ఆరు
నుంచి ఎనిమిది దాకా తినవచ్చు.
నేరేడు పండును రోజు ఇక్కటి చొప్పున తింటే
వైద్యుల నుంచి దూరంగా ఉండవచ్చునని
పండితులు చెబుతున్నారు.నేరేడు పండు వీరు
తినకూడదు..
అయితే నేరేడు పండ్లను గర్భిణీలు ఎటువంటి
పరిస్థితులలో తినకూడదు.
నేరేడు అరగడానికి ఎక్కువ సమయం పడుతుంది
కాబట్టి, ఉప్పు వేసి అప్పుడప్పుడు తీసుకోవాలి.
భోజనమైన గంట తరువాత ఈ పండ్లు
తీసుకుంటే.. ఆహారం జీర్ణమవుతుంది.
అధికంగా తీసుకుంటే, మలబద్ధకం
సమస్యతోపాటు నోట్లో వెగటుగా ఉంటుంది..
డాక్టర్ ఎండి. తిరుపతిరావు అన్నారు.



# శ్రీ ఉజ్జయిని మహాకాళి జాతర ఏర్పాట్లు ఘనంగా ఉండాలి

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్

తెలంగాణ బోనాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుంది బోనాల జాతర ఏర్పాట్లలో అధికారులు సమన్వయంతో కలిసి పని చేయాలి. శ్రీ ఉజ్జయిని మహాకాళి బోనాల జాతర నిర్వహణపై జిల్లా అధికారులతో సమీక్ష రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.శ్రీ ఉజ్జయిని మహాకాళి అమ్మవారి ఆషాడం బోనాలు ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని, అందుకు తగ్గట్లు ఏర్పాట్లు ఉండాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి హైదరాబాద్ ఇన్చార్జ్ మంత్రి, పొన్నం ప్రభాకర్ జిల్లా అధికారులను ఆదేశించారు.మంగళవారం సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయిని మహకాళి దేవస్థానం నందు ఆషాడ జాతర బోనాలు ఉత్సవాలు జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి అధ్యక్షతన చేపట్టాగా స్థానిక శాసనసభ్యుడు శ్రీనివాస్ యాదవ్, దేవాదాయ శాఖ కమిషనర్ ఎస్ వెంకట్రావు, అడిషనల్ సి పి విక్రం సింగ్ మాన్ అలాగే ఆలయ కమిటీ సభ్యులు తో కలసి మంత్రి పాల్గొని ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చరిత్ర కలిగిన ఉజ్జయిని మహాకాళి అమ్మవారి ఆషాడ జాతర బోనాల ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించాలని దానికి తగ్గట్టుగా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కలిసి పని చేస్తూ బోనాల జాతరను విజయవంతం చేయాలని మంత్రి ఆదేశించారు.

ఉజ్జయిని మహాకాళి దేవస్థానం సికింద్రాబాద్ నందు జూలై 13న అమ్మవారికి బోనాలు సమర్పణ, 14 న రంగం భవిష్యవాణి, అమ్మవారిని అంబారిపై ఊరేగింపు కార్యక్రమం ఉంటుందని, రెండు రోజులలో భక్తులు, ప్రజలు లక్షల్లో తరలి వస్తారని ఆ దిశగా ఏర్పాట్లు కట్టుదిట్టంగా ఉండాలని మంత్రి సంబంధిత శాఖ అధికారులు ఆదేశించారు. ముఖ్యంగా 13వ తేదీన దేవాలయంలో భక్తులకు అమ్మవారి దర్శనం కల్పించాలని దేవాలయ, పోలీస్ అధికారులను మంత్రి ఆదేశించారు. గత జాతర అనుభవాలను దృష్టిలో ఉంచుకొని అధికారులందరూ సేవా భావం అలాగే బాధ్యతాయుతంగా పనిచేయాలని మంత్రి సూచించారు. అదేవిధంగా రెవిన్యూ దేవాదాయ, పోలీస్, జిహెచ్ఎంసి అధికారులు సమన్వయంతో కలిసి పని చేయాలని ముఖ్యంగా 14వ తేదీన అంబారీ ఊరేగింపులో భక్తులు, ప్రజలకు తొక్కిసలాటలు కాకుండా పోలీస్ అధికారులు పకడ్బందీ చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు.

# ఆదోని లో ఉన్నటువంటి బీమా కాలేజీలో చదివే విద్యార్థులు విద్యార్థులు కాదా... S.C హాస్టల్ వార్డెన్........ సీట్లు ఇవ్వము అనడం ఏంటి



**తక్షణమే విద్యార్థులకు సీట్లు ఇవ్వాలని అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయం లో ఇంచార్జ్ k. వసుంధర మేడం వారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది....**

కర్నూలు జిల్లా (ఉదయం న్యూస్)

మంగళవారం:-DSF జిల్లా అధ్యక్షుడు ధనాపురం ఉదయ్ అర్చన సువాసిని మహిమ జ్యోతి మాట్లాడుతూ......... ఎమ్మిగనూరు సర్కిల్లో ఉన్నటువంటి ఎస్సీ సాంఘిక సంక్షేమ హాస్టల్లో, బీమా కాలేజీలో చదువుతున్నటువంటి విద్యార్థులకు సీట్లు ఇవ్వము... అనడం చాలా బాధాకరమైన విషయం, ప్రభుత్వ నిబంధనలను ప్రకారం ప్రతి ఒక్క విద్యార్థికి హాస్టల్ సీటు ఇవ్వాలి. కానీ ఎమ్మిగనూరు సర్కిల్ లో ఉన్నటువంటి S.C హాస్టల్ వార్డెన్ మేడం గారు, శనివారం రోజున హాస్టల్ సీటు కోసం తల్లిదండ్రులు, విద్యార్థులు హాస్టల్ దగ్గరికి వెళ్తే, బీమా కాలేజీలో చదివే వాళ్లకు సీటు ఇవ్వము. అని, హాస్టల్ వార్డెన్ గారు స్పష్టంగా తల్లిదండ్రులకు చెప్పడం జరిగింది... డి.ఎస్.ఎఫ్ విద్యార్థి సంఘంగా మేము ఒకటే అడుగుతా ఉన్నాము... బీమా కాలేజీలో చదివే విద్యార్థులు విద్యార్థులు కాదా...??అని, ప్రభుత్వ అధికారులకు అడుగుతా ఉన్నాం...
ఈ విషయం పైన తక్షణమే అధికారులు స్పష్టత స్పష్టత ఇచ్చి. విద్యార్థులకు సీట్లు ఇవ్వాలి. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టేందుకు %ఖాఖీ% విద్యార్థి సంఘంగా ముందుంటామని అధికారులకు.. తెలియజేస్తున్నాం.. తక్షణమే విద్యార్థులకు సీట్లు ఇవ్వాలని డి.ఎస్.ఎఫ్ గా డిమాండ్ చేస్తున్నాం....

# స్థానిక సంస్థల ఎన్నికలపై తీర్పు రిజర్వ్ చేసిన తెలంగాణ హైకోర్టు:

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్

పిటిషనర్లు ప్రభుత్వం స్టేట్ ఎలక్షన్ కమిషన్ వాదనలు పూర్తి.ప్రభుత్వం ఎన్ని రోజుల్లో ఎన్నికలు నిర్వహిస్తుందో తెలపాలని సూచించిన హైకోర్టుగత ఫిబ్రవరిలోనే ఎన్నికలు నిర్వహిస్తామని చెప్పి,ఎందుకు నిర్వహించలేదని ప్రశ్నించిన హైకోర్టు,
ఎన్నికలు నిర్వహించడానికి 60 రోజుల సమయం కావాలని కోరిన ఎన్నికల సంఘం.



ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



## ఫాస్టాగ్ పై కేంద్రం కీలక నిర్ణయం!

**న్యూఢిల్లీ, ఉదయం న్యూస్**




3000 రూపాయలు చెల్లిస్తే దేశ వ్యాప్తంగా ఎక్కడికైనా 200 ట్రిప్పులు ఆగష్టు 15 నుంచి దేశ వ్యాప్తంగా కొత్త నిబంధన అమలు.

కమర్షియల్ వాహనాలకు వర్తించని కొత్త నిబంధన

వాహనదారులకు కేంద్రం గుడ్ న్యూస్ చెప్పింది. ఫాస్టాగ్ కోసం రూ.3,000 చెల్లిస్తే ఏడాదికి 200 ట్రిప్పులు హైవేల పై ప్రయాణం విషయంలో కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది.రూ.3,000 చెల్లించి ఫాస్టాగ్ బేస్డ్ పాస్ తీసుకుంటే ఏడాదిలో దేశవ్యాప్తంగా ఏ జాతీయ రహదారి పైనైనా 200 ట్రిప్పులు ప్రయాణించవచ్చని కేంద్రమంత్రి గడ్కరీ తెలిపారు. ఇది కార్లు, జీపులు లాంటి నాన్ కమర్షియల్ ప్రైవేట్ వాహనాలకే వర్తిస్తుందని చెప్పారు. ఈ నిర్ణయం ఈ ఏడాది ఆగస్టు 15 నుంచి అమల్లోకి వస్తుందన్నారు. %Rajmarg Yatra App% నుంచి పాస్ తీసుకోవచ్చన్నారు.

## నందవరంలో టిడిపి పార్టీకి మరో షాక్ పార్టీ మండల నాయకులు రాజీనామా: గురురాజ్ దేశాయి

**వ్యక్తిగత కారణాలతోనే పార్టీ రాజీనామా**

**నందవరం (ఉదయం న్యూస్)**

మండల పరిధిలో తెలుగుదేశం పార్టీ నాయకులు గురురాజ్ దేశాయి,మాజీ సర్పంచ్,ఎల్ఎల్ సి కాలువ చైర్మన్ రామన్న గౌడ్, దేశాయ్ యూత్ అసోసియేషన్ నాయకుడు సాధిక్ తో పాటు తన అనుచరులు తెలుగుదేశం మండల లో నిస్వార్థంగా తెలుగుదేశం పార్టీ కి పని చేసానని నా వ్యక్తిగత కారణాలతోనే తెలుగుదేశం పార్టీ కి



రాజీనామా చేస్తునని గురురాజ్ దేశాయి అన్నారు క్రియాశీల సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.మంగళవారం పాత్రికేయుల సమావేశంలో అయన మాట్లాడుతూ 2024 లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అలాగే ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బివి జయ నాగేశ్వరరెడ్డి గెలుపుకు నిశ్వర్థంగా పని చేసినట్లు తెలిపారు.మా తాత ల దగ్గర నుండి తెలుగుదేశం పార్టీ లోనే కొనసాగుతున్నామని తన పార్టీ సభ్యత్వాన్ని రిజిస్టర్ పోస్ట్ ద్వారా జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డికి పంపిస్తున్నట్లు మీడియాకు తెలియజేశారు.

## గ్రామాలలో పొలంపిలుస్తోంది

**ఉదయం న్యూస్ చాగలమర్రి**



ఈ రోజు చాగలమర్రి మండలంలోని డి.వనిపెంట మరియు గొడిగనూరు గ్రామాలలో పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక మండల వ్యవసాయ అధికారి రంగ నేతాజి గారు మాట్లాడుతూ భూమి సారవంతంగా ఆరోగ్యంగా ఉండాలంటే నేలలో సేంద్రియ కర్బనం చాల ముఖ్య పాత్ర పోషిస్తుంది. సేంద్రియ కర్బనం ఉంటేనే మొక్కకు అందే ఇతర నత్రజని, భాస్వరం, పొటాష్ మరియు ఇతర సూక్ష్మ పోషకాలు అందుతాయి. కనుక సేంద్రియ కర్బన శాతం వృద్ధి చేసుకోవడం మనకు అత్యంత ప్రాధాన్యం. రైతులు కేవలం రసాయనిక ఎరువులు మాత్రమే కాకుండా పశువుల ఎరువు మరియు పచ్చి రొట్ట ఎరువులు వేసుకుని సేంద్రియ కర్బనం వృద్ధి చేసుకోవాలని కోరడమైనది. అదే విధంగా భూసార పరీక్ష చేయించుకుని సిఫార్సు చేసిన మేరకు ఎరువుల వాడి భవిష్యత్తు తరాలకు నేల ఆరోగ్యంగా అందించడం సుస్థిర వ్యవసాయం యొక్క లక్ష్యమని తెలిపారు.అదే విధంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన అన్నదాత సుఖీభవ కొరకు ఇంకను 120 మంది రైతులు ఈ కె.వై.సి పూర్తి కాలేదు కనుక పూర్తి కాని రైతులు సంబంధిత రైతు సేవా కేంద్రం నందు పూర్తి చేసుకుంటేనే అర్హత పొందుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు మరియు రైతులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాల అలవాటుతో భవిష్యత్తు నాశనం.?

**కోహెడ ఎస్సై పి. అభిలాష్**

**కోహెడ ప్రతినిధి, ఉదయం న్యూస్**




తెలంగాణ రాష్ట్రాన్ని మత్తు పదార్థాల రహిత రాష్ట్రంగా మార్చడమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరియు యాంటీ నార్కోటిక్ బ్యూరో వింగ్ వారి ఆదేశాల మేరకు. యాంటీ డ్రగ్ అవగాహన వారోత్సవాల్లో భాగంగా కోహెడ పోలీస్ స్టేషన్ పరిధిలోని టిజి ఎంఎస్, నాగసముద్రాల స్కూల్ లో ఏర్పాటు చేసిన డ్రగ్స్ మరియు మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కార్యక్రమం కు కోహెడ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పి. అభిలాష్ హాజరై విద్యార్థులతో మాట్లాడి మత్తు పదార్థాల వినియోగం వలన కలుగు నష్టాల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ. రాష్ట్రవ్యాప్తంగా యాంటీ డ్రగ్ అవగాహన వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కొంతమంది వ్యక్తులు యువతను లక్ష్యంగా చేసుకొని గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలను అమ్ముతూ బానిసలుగా మారుస్తు యువత భవిష్యత్తు నాశనం చేస్తున్నారన్నారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలంటూ సూచించారు. చిన్న వయసులోనే అవగాహన కల్పించడం ద్వారా విద్యార్థులు మత్తు పదార్థాలు, గంజాయి వంటి వాటికి దూరంగా ఉంటారన్నారు. ఎవరైనా మత్తు పదార్థాలు అమ్మిన, సరఫరా చేసిన, సేవించిన వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, స్కూల్ టీచర్స్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ముక్కెళ్ల గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం

**తుగ్గలి: ఉదయం న్యూస్:**



తుగ్గలి మండల పరిధిలోని గల ముక్కెళ్ల గ్రామం నందు మంగళవారం రోజున మండల వ్యవసాయ అధికారి సురేష్ బాబు, వ్యవసాయ శాఖ అధికారులు గ్రామ సర్పంచ్ రామచంద్ర అధ్యక్షతన రైతుల ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కా ర్య క్ర మం ను నిర్వహించారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి సురేష్ బాబు మాట్లాడుతూ రైతుల కొరకు రాయితీ పై ప్రభుత్వం పంచుతున్న వేరుశనగ విత్తనాల గురించి రైతులకు తెలియజేశారు. అదేవిధంగా అన్నదాత సుఖీభవ అర్హుల జాబితా గురించి మరియు అన్నదాత సుఖీభవ పై ఉన్న రైతుల సందేహాల గురించి రైతులకు ఆయన వివరించారు. అలాగే గ్రామంలో కౌలుకు తీసుకుంటున్న రైతులను కౌలు కార్డు తీసుకోవాలని, అలాగే కౌలు కార్డు యొక్క ఉపయోగాల గురించి రైతులకు ఆయన తెలియజేశారు.అనంతరం మండల వ్యవసాయాధికారి సురేష్ బాబు గ్రామ రైతులతో కలిసి ముక్కెళ్ల గ్రామంలోని పొలాలలో ఉన్న పంటలను పరిశీలించి రైతులకు ఎరువులు మరియు సస్య సంరక్షణ చర్యల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ మల్లేష్,గ్రామ వ్యవసాయ సహాయకులు తిమ్మప్ప మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయ ఉద్యోగులకు ప్రమోషన్లు కల్పించి బదిలీల ప్రక్రియను నిర్వహించాలి

**ఎంపీడీవో,తహసిల్దార్ల కు వినతి పత్రాన్ని అందజేసిన సచివాలయ ఉద్యోగులు.**

**తుగ్గలి:ఉదయం న్యూస్:**





సచివాలయ ఉద్యోగుల రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా సచివాలయ ఉద్యోగుల బదిలీలను ప్రమోషన్లను నిర్వహించి సీనియారిటీ ఆధారంగా పారదర్శకంగా నిర్వహించాలని మంగళవారం రోజున రాష్ట్రవ్యాప్తంగా సచివాలయం ఉద్యోగులు నిరసనను వ్యక్తం చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మండల కేంద్రమైన తుగ్గలి లో మండల వ్యాప్తంగా గ్రామ సచివాలయ ఉద్యోగులు తుగ్గలి ఎంపీడీవో కార్యాలయం, తహసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసనను వ్యక్తం చేసి అధికారులకు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా సచివాలయం ఉద్యోగులు మాట్లాడుతూ అన్ని శాఖల ఉద్యోగులకు ప్రమోషన్ ఛానల్ కల్పించి, స్పష్టమైన జాబు చార్జ్ ఇచ్చి బదిలీ ప్రక్రియను చేపట్టాలని,ట్రాన్స్ఫర్ ప్రక్రియను సీనియార్టీ మరియు మెరిట్ జాబితాల పరంగా ఏ ా ం ్ ద ్ ం ్ శ క ్ ం గ ా నిర్వహించాలని,సచివాలయం ఉద్యోగులకు రావలసిన ఇంక్రిమెంట్ మరియు పెండింగ్ అరియర్స్ వెంటనే క్లియర్ చేసి,నోషనల్ ఇంక్రిమెంట్ కొరకు కమిటీని ఏర్పాటు చేయాలని,రేష్నలైజేషన్ ప్రక్రియ ద్వారా మిగులు సిబ్బందిని ప్రభుత్వం ఏ విధంగా వినియోగించుకుంటుందో స్పష్టత ఇవ్వాలని,బదిలీ ప్రక్రియలో సచివాలయ ఉద్యోగులు సొంత మండలాల్లో పనిచేసుకునేందుకు అవకాశం కల్పించాలని వారు ఎంపీడీవో కార్యాలయం నందు ఏ.ఓ మహబూబ్ బాషా కు,తహసిల్దార్ కార్యాలయం నందు డిప్యూటీ తహసిల్దార్ సుదర్శన్ కు వారు వినతిపత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్ల సంఘం జిల్లా అధ్యక్షులు పులి శేఖర్,తుగ్గలి మండలం అన్ని శాఖల సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్టీ జోసెఫ్ విద్యాసంస్థ పై ఫిర్యాదు చేసిన పట్టించుకోని ఇద్దరు MEO, లను సస్పెండ్ చేయాలి ఏఐఎస్ఎఫ్ డిమాండ్




**కర్నూలు జిల్లా( ఉదయం న్యూస్)**

మంగళవారం:-ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి శివ మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్ని నిబంధన పెట్టిన దాన్ని తుంగలో తొక్కుతామంటూ వ్యవహరిస్తున్న పత్తికొండ ఎస్టి జోసెఫ్ స్కూల్ఈరోజు పత్తికొండ ఎస్టి జోసెఫ్ స్కూల్లో ఏఐఎస్ఎఫ్ నాయకులు తనిఖీ చేయగా విద్యార్థులు ఫీజు కడితేనే పుస్తకాలు ఇస్తామని లేకపోతే ఇవ్వమని విద్యార్థులను విద్యార్థుల తల్లిదండ్రులను ఎస్టి జోసెఫ్ యాజమాన్యం ఇబ్బంది పడుతుండగా ఏఐఎస్ఎఫ్ నాయకులు దానిని గమనించి పాఠశాలను తనిఖీ చేయగా విచ్చలవిడిగా పుస్తకాల వ్యాపారం నడుపుతూ వెంటనే స్పందించి ఏఐఎస్ఎఫ్ నాయకులు అక్కడ ఉన్నటువంటి పుస్తకాలను తీసుకొని ధర్నా కూర్చున్న కూడా పట్టించుకుని ప్రిన్సిపల్ విద్యను వ్యాపారంగా మార్చే పరిస్థితిలో పత్తికొండ ప్రైవేట్ విద్యా సంస్థలు ఉన్నాయని అక్కడ నుంచి పుస్తకాలు తీసుకొని స్థానిక పత్తికొండ ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం ఈ విషయం సంబంధిత ఆర్డిఓ గారికి వినతి పత్రం అందించడం జరిగింది స్కూల్ దగ్గర నుంచి తీసుకొచ్చి పుస్తకాలు ఆర్డిఓ ఆఫీస్ చేయడం జరిగింది మండల విద్యాశాఖ అధికారులకు స్కూల్ దగ్గరికి రమ్మని పిలిచిన కూడా రాలేదు నిమ్మకు నిరుత్తనట్టు మండల విద్యాశాఖ అధికారులు వ్యవహరిస్తున్నారు విద్యాశాఖ అధికారులకు ఇన్ఫర్మేషన్ ఇచ్చిన ఎంఈఓ వన్ తో మాట్లాడమని ఎం ఈ ఓ రమేష్ గారు చెప్పడం రమేష్ గారితో మాట్లాడమని ఇంకొక చెప్పడం ఇలా కాలం గడుపుతున్నారని ప్రైవేట్ కార్పొరేటర్ విద్య సంస్థలపై చర్యలు తీసుకోకుండా ఉండటానికి కారణం ఏమని ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నాయకులు ప్రశ్నించడం జరిగింది, విచ్చలవిడిగా ఫీజుల దోపిడీ పుస్తకాల వ్యాపారాన్ని ఆపకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలను ఉధృతం చేస్తామని తెలియజేస్తున్నాం ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు రవి చరణ కేశవ, దశరథ, ఇర్ఫాన్, గణేష్, సుధాకర్, ఏ ఐ వై ఎఫ్ మండల కార్యదర్శి అల్తాఫ్ హుస్సేన్ న్యాయ యు %AIYF% పట్టణ ఉపాధ్యక్షులు నజీర్ భాష పాల్గొనడం జరిగింది



## వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ లో చోటు సాధించిన అన్నమయ్య జిల్లా కలెక్టర్

**రాయచోటి, జూన్ 24:(ఉదయం ప్రతినిధి)**

అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు సాధించారు. వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్, లండన్ అందించిన సర్టిఫికెట్ను మంగళవారం సాయంత్రం రాష్ట్ర రాజధాని అమరావతిలో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యుల చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అందుకున్నారు. యోగాంధ్ర 2025 కార్యక్రమంలో భాగంగా మే 21 నుండి జూన్ 21 వరకు అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా యోగా ఆంధ్ర కార్యక్రమాలు నిర్వహించిన విషయం తెలిసిందే. మే 28న అన్నమయ్య జిల్లాలో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆధ్వర్యంలో ఒక గంటలో ఒక యోగ సెషన్ లో 13,594 మంది హెల్త్ వర్కర్స్ తో యోగా చేయించిన విశేష సందర్భంగా అన్నమయ్య జిల్లా మరియు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు సాధించారు.జూన్ 25 ను రాజ్యాంగ హత్య దినం (సంవిధాన్ హత్య దివస్) గా భారత ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో ఈనెల 25న రాజ్యాంగ హత్య దినం గా అన్నమయ్య జిల్లాలో జరుపుకుంటున్నట్లుగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా 1975 జూన్ 25న ఎమర్జెన్సీ విధించిన నేపథ్యంలో భారత ప్రభుత్వం జూన్ 25ను రాజ్యాంగ హత్యాదినంగా ప్రకటించిందన్నారు. 2025 జూన్ 25 నాటికి దేశవ్యాప్తంగా ఎమర్జెన్సీ విధించి 50 సంవత్సరాలు నిండిన సందర్భంగా రాజ్యాంగము మరియు దాని విలువలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు వివిధ కార్యక్రమాలు చేపట్టనున్నట్లుగా పేర్కొన్నారు.

## అదే విధంగా జిల్లాలో క్షయ వ్యాధి నిర్మూలనకు కృషి

**ఉదయం న్యూస్ వనపర్తి**

ఇప్పటికే మనస్తాత్మక ప్రజలను గుర్తించి వారికి తెమడ పరీక్షలు నిర్వహించడం. మొబైల్ ఎక్సరే మిషన్ కొని ఎక్సరేలు చేయడం జరిగిందనిన్నారు. ఇప్పటివరకు గుర్తించిన 567 క్షయ వ్యాధిగ్రస్తులకు క్రమం తప్పకుండా వైద్యం. మందులుఇవ్వడమే వారికి అంతోదయ కార్డులు. ఇప్పించందుకుచర్యలుతీసుకుంటున్నట్లు తెలిపారు. ఆర్. బి. ఎస్. కే. ద్వారా పాఠశాలలో విద్యార్థులు. ఉపాధ్యాయులు. వర్కర్లు కు వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని. టి. పి. టి. పరీక్షలు చేయిస్తున్నట్లు తెలియజేసారు. వన మహోత్సవం లో భాగంగా ఈ సంవత్సరం జిల్లాలో 21లక్షల మొక్కలు నాటెందుకు లక్షంగా పెట్టుకోవడం జరిగిందనిన్నారు. సైట్ గుర్తింపు. గుంతలుతవ్వించే కార్యక్రమంనడుస్తున్నట్లు తెలియ చేశారు. వనపర్తిజిల్లాలో ఆయిల్ ఫామ్ సాగు పెంచెందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె! రామకృష్ణారావు ప్రసంగిస్తూ ప్రభుత్వం ద్వారా చేయబడుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలను జిల్లాలో విజయవంతం చేసేందుకు. జిల్లా కలెక్టర్లుప్రత్యేక దృష్టి పెట్టాలని తరచుగా అధికారులతో సమీక్ష నిర్వహిస్తూ కార్యక్రమం విజయవంతం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. చిత్రంలో వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి. జిల్లా అదనపు( రెవిన్యూ) కలెక్టర్ జి వెంకటేశ్వర్లు. జిల్లా ఇన్చార్జ్ అదునపు లోకల్ బాడీస్ స్థానిక సంస్థల కలెక్టర్ యాదయ్య. వనపర్తి జిల్లా మీడియా పౌర సమాచార అధికారి సీతారాం నాయక్. ఆర్డీవో సుబ్రహ్మణ్యం. జిల్లా వ్యవసా శాఖ అధికారి గోవిందు నాయక్. జిల్లా డి ఆర్ డి ఓ పి. ఉమాదేవి. జిల్లా వైద్య అధికారి శ్రీనివాస్.

# ఇండస్ట్రీని షేక్ చేసిన చైనీస్ 'డీప్‌సీక్'..

## ఇండియాలోనూ సొంత ఏఐ మోడల్.. కేంద్ర మంత్రి కీలక ప్రకటన!

చైనాకు చెందిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ స్టార్టప్ డీప్‌సీక్.. ఏఐ ఇండస్ట్రీని షేక్ చేసిన సంగతి తెలిసిందే. యాపిల్ యాప్ స్టోర్, గూగుల్ ప్లే స్టోర్ డౌన్‌లోడ్స్‌లో నం.1 గా నిలిచింది. చాట్‌జీపీటీ కంటే తక్కువ వ్యయంతో ఆర్1 మోడల్ తీసుకురాగా.. ఇది మంచి పనితీరు కనబరుస్తున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే ఇండియాలోనూ ఏఐ మోడల్‌పై కేంద్ర మంత్రి కీలక ప్రకటన చేశారు.



చైనీస్ ఏఐ స్టార్టప్ డీప్‌సీక్ పేరు ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా మారుమోగుతోంది. డీప్‌సీక్ ఇటీవల ఆర్1 పేరిట ఏఐ మోడల్ తీసుకురాగా.. అమెరికా టెక్ ఇండస్ట్రీని షేక్ చేసేసింది. నిన్న కాక మొన్న అమెరికా టెక్ స్టాక్స్ కుదేలయ్యాయి. చిప్ మేకర్, ఏఐ ఆధారిత కంపెనీ ఎన్విడియా స్టాక్ ఏకంగా 17 శాతం పడిపోగా.. మార్కెట్ విలువ ఏకంగా రూ. 51 లక్షల కోట్లకుపైగా పతనమైంది. ఇండియాలోని ఏఐపై పనిచేసే పలు స్టాక్స్ కూడా 20 శాతం వరకు పడిపోయినవి ఉన్నాయి. అతి తక్కువ ఖర్చుతో రూపొందించిన డీప్‌సీక్ ఆర్1 మోడల్.. అమెరికా ఓపెన్‌ఏఐకి చెందిన చాట్‌జీపీటీతో సమానంగా ఫలితాలు ఇస్తోంది. దీంతోనే ప్రపంచ దృష్టిని ఆకర్షించింది.

ఒకప్పుడు ఆర్టిఫిషియల్ రంగంలో ఓపెన్‌ఏఐ చాట్‌జీపీటీ సంచలనం కాగా.. ఇప్పుడు డీప్‌సీక్ ఆర్1 మోడల్ సంచలనంగా మారింది. చాట్‌జీపీటీ తర్వాత గూగుల్, మెటా, మైక్రోసాఫ్ట్, అమెజాన్ వంటి పెద్ద పెద్ద కంపెనీలు ఏఐలోకి ఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే. దీంతో ఇప్పటివరకు ఈ రంగంలో అమెరికానే ఆధిపత్యం చెలాయిస్తూ వస్తుండగా.. ఒక్కసారిగా వచ్చి సంచలనం సృష్టించింది చైనా డీప్‌సీక్. ఇతర ఏఐ మోడల్స్ సబ్‌స్క్రిప్షన్ ఛార్జీలు వసూలు చేస్తుండగా.. డీప్‌సీక్ దీనికి భిన్నంగా ఫ్రీగా అందిస్తుంది. ఈ క్రమంలోనే గూగుల్ ప్లే స్టోర్, యాపిల్ యాప్ స్టోర్‌లో డౌన్‌లోడ్స్‌లో సరికొత్త రికార్డులు సృష్టిస్తూ దూసుకెళ్తోంది.

అయితే.. ఏఐ రంగంలో అమెరికా, చైనా దూకుడు ప్రదర్శిస్తుండగా భారత్ నుంచి ఎప్పుడు సొంత ఏఐ మోడల్ వస్తుందన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఈ క్రమంలోనే కేంద్ర ఐటీ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ దీనిపై కీలక ప్రకటన చేశారు. ఏఐ విషయంలో.. అమెరికా, చైనా మధ్య ఆధిపత్య పోరు నడుస్తున్న తరుణంలో స్పందించిన ఆయన.. 'రానున్న కొద్ది నెలల్లో భారత్ సొంత జెనరేటివ్ ఏఐ మోడల్‌ను అభివృద్ధి చేసుకోబోతుందని' వెల్లడించారు. ఉత్కర్ష్ ఒడిశా కాంక్లేవ్‌లో ఆయన ఇలా ప్రకటన చేశారు. మన దేశ అవసరాల్ని దృష్టిలో పెట్టుకొని ఈ ఏఐ మోడల్‌ను తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు కేంద్ర మంత్రి.

పూర్తిగా ఇండియా ఏఐ కంప్యూటర్ సామర్థ్యంతోనే కొత్త ఏఐ మోడల్ రూపొందనుందని తెలిపారు. మన దేశ భాషా, సాంస్కృతిక వైవిధ్యాన్ని దృష్టిలో పెట్టుకొని.. చాలా తక్కువ ఖర్చుతోనే భారత్ ఏఐ మోడల్ రూపొందిస్తుందని అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. భారతదేశ అవసరాల కోసం అభివృద్ధి చేయనున్న ఈ లార్జ్ లాంగ్వేజ్ మోడల్ డెవలప్‌మెంట్ కోసం దాదాపు 19 వేల అవసరం పడతాయన్నారు. దీంట్లో 15 వేల లు హై ఎండ్‌వి అన్నారు. ఇప్పటివరకు ఆరుగురు డెవలపర్స్‌ను తాము గుర్తించామని.. రానున్న 8–10 నెలల్లోనే కొత్త ఏఐ మోడల్ రెడీ అయ్యే అవకాశం ఉందని తెలిపారు. అప్పుడు ఏఐ రంగంలో దూసుకెళ్తున్న అమెరికా, చైనా సరసన భారత్ నిలుస్తుందన్నారు.




# యూపీఐ కొత్త రూల్.. ఫిబ్రవరి 1 నుంచి ఈ పేమెంట్లు చేయలేరు.. డబ్బులు పంపినా..!

దేశంలో ఇప్పుడు యూపీఐ పేమెంట్లు .. డిజిటల్ పేమెంట్ సిస్టమ్‌ను పూర్తిగా మార్చేసిందన్న సంగతి తెలిసిందే. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా తీసుకొచ్చిన యూపీఐ.. ప్రజలకు చెల్లింపుల్ని సులభతరం, వేగవంతం చేయడంలో కీలక పాత్ర పోషించింది. యూపీఐ రూల్స్ తరచుగా మారుతుంటాయి. కొత్త కొత్త ఫీచర్స్ అందుబాటులోకి వస్తుంటాయి. ఇప్పుడు యూపీఐ పేమెంట్స్‌పై కీలక ప్రకటన చేసింది.

యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ అనేది ఇండియాకు చెందిన ఇన్‌స్టంట్ పేమెంట్ సిస్టమ్. దీనిని నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా 2016లో అభివృద్ధి చేసింది. దీని ద్వారా రెండు బ్యాంక్ అకౌంట్ల మధ్య.. ఒక వ్యక్తి నుంచి మరో వ్యక్తికి, ఒక వ్యక్తి నుంచి మర్చంట్‌కు ట్రాన్సాక్షన్స్ చేయొచ్చు. టీ తాగితే 10 రూపాయల నుంచి కూరగాయలు, ఇతర సామగ్రి కోసంబీ షాపింగ్ ఇలా వేలు, లక్షలు కూడా ఆన్‌లైన్‌లోనే యూపీఐ ద్వారా చేయొచ్చు. అయితే పేమెంట్స్ చేసే వారికి ట్రాన్సాక్షన్ ఐడీ గురించి తెలిసే ఉంటుంది. కొన్ని చోట్ల పేమెంట్ చేసిన సమయంలో ఐడీ చెప్పమని అడుగుతుంటారు. ప్రతి ట్రాన్సాక్షన్‌కు ఈ ఐడీ ఆటోమేటిక్‌గా తయారవుతుంటుంది. ఏ రెండు ఐడీలు సేమ్ ఉండవు.

సాధారణంగా ఈ యూపీఐ ట్రాన్సాక్షన్ ఐడీలు అల్ఫాన్యూమరిక్ అంటే.. అంకెలు, అక్షరాలు మాత్రమే ఉండేలా జనరేట్ అవుతాయి. కొన్ని సందర్భాల్లోనే స్పెషల్ క్యారెక్టర్లు కూడా కలగలిపి ఉన్న ఐడీలు జనరేట్ అవుతుంటాయి. అయితే ఇప్పుడు ఇలాంటి యూపీఐ ట్రాన్సాక్షన్ ఐడీలకు సంబంధించి.. కొత్త రూల్ తీసుకొచ్చింది. ఒక సర్క్యులర్ జారీ చేసింది. ఇకపై ట్రాన్సాక్షన్ ఐడీలో స్పెషల్ క్యారెక్టర్స్ ఉంటే ఆ యూపీఐ ట్రాన్సాక్షన్ ఐడీలను యూపీఐ సెంట్రల్ సిస్టమ్ అనుమతించదని స్పష్టం చేసింది ఎన్‌పీసీఐ. 2025, ఫిబ్రవరి 1 నుంచి ఇది అమల్లోకి వస్తుందని వివరించింది.

**యూపీఐ ట్రాన్సాక్షన్ ఐడీలను యూపీఐ సెంట్రల్ సిస్టమ్ అనుమతించదని స్పష్టం చేసింది ఎన్‌పీసీఐ. 2025, ఫిబ్రవరి 1 నుంచి ఇది అమల్లోకి వస్తుందని వివరించింది.**

ఈ విషయం దృష్టిలో పెట్టుకోవాలని తాజాగా.. యూపీఐ వ్యవస్థలో భాగస్వామ్యం అయిన అన్ని డిజిటల్ పేమెంట్స్ అండ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ కంపెనీలకు తెలిపింది. ఇకపై కేవలం అల్ఫాన్యూమరిక్ ట్రాన్సాక్షన్ ఐడీలను మాత్రమే తాము అనుమతిస్తామని.. అదే సమయంలో స్పెషల్ క్యారెక్టర్స్ కలిగి ఉంటే ఆ ట్రాన్సాక్షన్స్ డిక్లైన్ (తిరస్కరణ) అవుతాయని వెల్లడించింది. యూపీఐ పేమెంట్స్ చేసేందుకు ప్రస్తుతం ఎక్కువగా ఫోన్‌పే, గూగుల్ పే, పేటీఎం వాడుతున్నప్పటికీ.. ఇంకా చాలానే యాప్స్ ఉంటాయి. క్రెడ్, ఫ్రీఛార్జ్, నవీ, వన్‌కార్డ్, బజాజ్ ఫిన్‌సర్వ్, ధని, బిగ్‌క్యాష్ వీటితో పాటుగా పలు బ్యాంకులు ప్రత్యేకంగా పేమెంట్ యాప్స్ తీసుకొచ్చాయి. వీటన్నింటిలోనూ ఇదే రూల్ వర్తిస్తుంది. ఇదే సమయంలో కొద్ది మంది మినహా దాదాపు అందరు భాగస్వాములు కొత్త నిబంధనలకు అనుగుణంగా మార్పులు చేసినట్లు పేర్కొంది. ఈ మార్పుతో యూపీఐ యూజర్లకు భద్రత పెరుగుతుందని.. వ్యవస్థ మరింత మెరుగ్గా తయారవుతుందని తెలిపింది. యూపీఐ ట్రాన్సాక్షన్స్ విలువ ప్రతి నెలా పెరుగుతూ పోతున్న సంగతి తెలిసిందే. గతేడాది డిసెంబర్ నెలలో యూపీఐ ట్రాన్సాక్షన్స్ సంఖ్య ఏకంగా 16.73 బిలియన్లకు చేరుకుంది. దానికి ముందటి నెల కంటే ఇది 8 శాతం ఎక్కువ. విలువ పరంగా రూ. 23.25 లక్షల కోట్లకుపైనే ఉంటుంది.

# నెలకు రూ. 10 వేల పొదుపుతోనే సాధ్యం..

మ్యూచువల్ ఫండ్స్‌లో అప్పుడప్పుడు అద్భుతాలు జరుగుతుంటాయి. ఇక్కడ కాంపౌండింగ్ ఎఫెక్ట్‌తో దీర్ఘకాలంలో మంచి రిటర్న్స్ సాధించొచ్చని నిపుణులు చెబుతుంటారు. ఇంకొన్ని సార్లు మాత్రం ఊహించని రీతిలో భారీగా సంపాదించొచ్చు. ఇప్పుడు ఒక స్కీమ్ అదే విధంగా మ్యాజిక్ చేసింది. రూ. 10 వేల సిప్‌ను కొన్నేళ్లలోనే ఏకంగా కోట్లుగా మలిచింది. దీని గురించి తెలుసుకుందాం.

దిగ్గజ మ్యూచువల్ ఫండ్ కంపెనీల్లో ఒకటైన కెనరా రాబెకో ఈక్విటీ హైబ్రిడ్ ఫండ్ స్కీమ్ 32 సంవత్సరాలు పూర్తి చేసుకుంది. ఇది ఓపెన్ ఎండెడ్ హైబ్రిడ్ స్కీమ్ అని చెప్పొచ్చు. ఇది ఎక్కువగా ఈక్విటీ అండ్ ఈక్విటీ రిలేటెడ్ ఇన్‌స్ట్రుమెంట్స్‌లో ఇన్వెస్ట్ చేస్తుంది. ఈక్విటీ, డెట్ ఇన్వెస్ట్‌మెంట్లను బ్యాలెన్స్ చేసుకుంటూ పెట్టుబడులు పెడితే.. దీర్ఘకాలంలో మంచి రిటర్న్స్ అందుకునే విధంగా ఈ ఫండ్ తీసుకొచ్చింది. ఈ కారణంతోనే ఇన్వెస్టర్లకు కచ్చితత్వంతో కూడిన లాభాలు అందించడమే లక్ష్యంగా, ఈక్విటీ, డెట్ ఇలా వైవిధ్యతతో పెట్టుబడులు పెట్టే అవకాశం ఉందని.. తద్వారా రిస్క్ తక్కువగా ఉంటుందని తాజాగా ఫండ్.. ప్రెస్ రిలీజ్‌లో వివరాల్ని వెల్లడించింది.

కెనరా రాబెకో ఈక్విటీ హైబ్రిడ్ ఫండ్ అనేది అగ్రెసివ్ హైబ్రిడ్ ఫండ్. ఈక్విటీల్లో పెట్టుబడుల ద్వారా లాంగ్ రన్‌లో మంచి రాబడి అందించేందుకు ఉద్దేశించింది. 1993, ఫిబ్రవరి 1న ఈ స్కీమ్ లాంఛ్ అయింది. ఇక్కడ పథకానికి కొలమానంగా ఉంది. ఈ ఫండ్ అసెట్స్ అండర్ మేనేజ్‌మెంట్ అంటే నికర ఆస్తుల విలువ 2024, డిసెంబర్ 31 వరకు చూస్తే రూ. 10,747.36 కోట్లుగా ఉంది. ఇక రిటర్న్స్ విషయానికి వస్తే ఈ ఫండ్ గత ఏడాది, మూడేళ్లు, ఐదేళ్ల వ్యవధిలో చూసినట్లయితే సగటున వరుసగా 15.23 శాతం, 11.91 శాతం, 15.53 శాతం చొప్పున ప్రతిఫలం వచ్చింది. ఇదే సమయంలో ఇక్కడ బెంచ్‌మార్క్ క్రిసిల్ హైబ్రిడ్ 35ం65– అగ్రెసివ్ ఇండెక్స్ రిటర్న్స్ వరుసగా 12.69, 11.85, 14.59 శాతంగా ఉంది.

స్కీమ్ లాంఛింగ్ నుంచి చూస్తే ఈ కెనరా రాబెకో ఫండ్ సగటున 11.74 శాతం మేర రిటర్న్స్ అందించింది. అంటే పథకం ప్రారంభించిన సమయంలో ఇందులో ఎవరైనా ఇన్వెస్టర్ రూ .10 వేలు ఇన్వెస్ట్ చేసినట్లయితే ఇప్పుడు అది రూ. 3.46 లక్షలకు చేరేది. అదే సమయంలో ప్రారంభం నుంచి ప్రతి నెలా రూ. 10 వేల చొప్పున సిప్ విధానంలో పెట్టుబడి పెట్టినట్లయితే మొత్తం పెట్టుబడి 2024, డిసెంబర్ 31 వరకు రూ. 38.30 లక్షలు కాగా.. ఇది 13.90 శాతం సగటు రాబడి కింద ఏకంగా రూ. 5.80 కోట్లకు చేరేది.




అంటే 10 వేల చొప్పున సిప్ చేస్తే.. కోట్లల్లో రాబడి వచ్చిందన్నమాట. 1993లో ప్రారంభిస్తే అంటే 32 ఏళ్లలో ఇలా జరిగింది. మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడులతో దీర్ఘకాలంలో మంచి రిటర్న్స్ వస్తాయనడానికి ఇదే సాక్ష్యం.

ఓపిక ఉంటేనే మంచి ఫలితాలు అందుకోవచ్చు. ఈ స్కీమ్ ఈక్విటీ పోర్షన్ మేనేజర్లుగా శ్రీదత్తా భండ్వాల్డర్, ఎన్నెట్టే ఫెర్నాండెస్ ఉండగా.. డెట్ పోర్షన్‌కు సంబంధించి అవ్నీశ్ జైన్ ఉన్నారు.

# ఖురాన్‌ను తగులబెట్టిన వ్యక్తి దారుణ హత్య.. ఎక్కడంటే?

క్రిస్టియన్ ఇరాకీ అయిన సాల్వన్ మోమికా.. 2023లో పదేపదే ఖురాన్‌ను తగులబెట్టి ముస్లిం దేశాల్లో తీవ్ర ఆందోళనకు కారణం అయ్యాడు. సమాజంలో మత విద్వేషాలను రెచ్చగొట్టాడనే కేసులో ఈరోజు న్యాయస్థానం తీర్పు కూడా వెలువరించాల్సి ఉంది. కానీ తీర్పు ఇవ్వడానికి కొన్ని గంటల ముందే గుర్తు తెలియని వ్యక్తులు ఆయన ఇంటి వద్దకు వెళ్లి మరీ దారుణ హత్యకు పాల్పడ్డారు. ఈ విషయాన్ని నేరుగా స్వీడన్ పోలీసులే నిర్ధారించారు. ఆ పూర్తి వివరాలు మీకోసం.

2023లో ఖురాన్‌ను పదే పదే తగులబెట్టి ప్రపంచ ఆగ్రహానికి కారణం అయిన ఇరాకీ క్రిస్టియన్ సాల్వన్ మోమికాను గుర్తు తెలియని వ్యక్తులు బుధవారం రోజు హత్య చేశారు. నేరుగా ఆయన ఇంటి వద్దకే వెళ్లి పలువురు ఆగంతకులు కాల్పులకు తెగబడ్డారు. అయితే సమాజంలో మత విద్వేషాలను రెచ్చగొట్టాడనే కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న సాల్వన్ కేసులో.. గురువారం రోజు న్యాయస్థానం తీర్పు వెలువరించాల్సి ఉంది. కానీ ఆలోపే ఇతడు చనిపోవడంతో.. స్టాక్ హోమ్ కోర్టు తీర్పును వాయిదా వేసింది. ఆ పూర్తి వివరాలు మీకోసం.

ఇరాకీ క్రిస్టియన్ అయిన సాల్వన్ మోమికా.. స్వీడన్‌లోని సోడర్టల్జీ ప్రాంతంలో నివాసం ఉంటున్నారు. అయితే 2023లో



అతడు పదే పదే ఖురాన్‌ను తగులబెట్టారు. తీవ్రంగా అగౌరవ పరిచారు. వాటిని వీడియోలుగా తీస్తూ.. సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఖురాన్‌ను తగులబెడుతూ, అపవిత్రం చేస్తూ ఉన్న ఈ వీడియోలు ప్రపంచ వ్యాప్తంగా వైరల్ అయ్యాయి. ఈక్రమంలోనే ముస్లిం దేశాలన్నీ పెద్ద ఎత్తున ఆగ్రహం వ్యక్తం చేశాయి. సాల్వన్ మోమికా చేసిన పని వల్ల అనేక దేశాల్లో అల్లర్లు, అశాంతి చెలరేగగా... ఈయనపై తీవ్ర వ్యతిరేకత వచ్చింది. ముఖ్యంగా సాల్వన్ మోమికా సమాజంలో మత విద్వేషాలను రెచ్చగొట్టారంటూ పలువురు కోర్టును ఆశ్రయించగా.. స్టార్ హోమ్ కోర్టు విచారణ చేపట్టింది. రెండేళ్లుగా విచారణ సాగుతుండగా.. నేడు సాల్వన్ కేసులో తీర్పు వెలవడాల్సి ఉంది. ఇంతలోనే మోమికా హత్యకు గురికావడంతో.. తీర్పును ఫిబ్రవరి 3వ తేదీకి వాయిదా వేసింది న్యాయస్థానం.

అయితే తీర్పుకు కొన్ని గంటల ముందే సోడర్టల్జీ నగరంలో కాల్పులు జరుగుతున్నాయని స్వీడన్ పోలీసులకు సమాచారం అందడంతో.. హుటాహుటిన రంగంలోకి దిగారు. అయితే మోమికా నివాసం ఉండే ఇంటి లోపల ఈ కాల్పులు చోటు చేసుకోగా.. పోలీసులు వెళ్లే సరికే ఆయన చనిపోయి రక్తపు మడుగులో పడి ఉన్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు సాల్వన్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఆపై విషయాన్ని అందరికీ తెలియజేశారు.

# అమెరికా విమాన ప్రమాదం... అంతా 30 సెకన్లలోనే..

అగ్రరాజ్యం అమెరికాలో బుధవారం రాత్రి ఘోర ప్రమాదం చోటుచేసుకుంది..ఆ దేశ రాజధాని వాషింగ్టన్ డీసీలో అధ్యక్ష భవనానికి 5 కి.మీ. దూరంలో ఈ ప్రమాదం జరిగింది. ప్రయాణికులతో వస్తున్న ఓ విమానం, ఆర్మీ హెలికాప్టర్ ఒక దానినొకటి ఢీకొన్నాయి. ఆ తర్వాత వెంటనే పెద్ద ఎత్తున మంటలు చెలరేగి.. సమీపంలో ఉన్న నదిలో కూలిపోయాయి. ఇందుకు సంబంధించి ఇంకా రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతుంది.. దీనిపై స్పందించిన ట్రంప్.. ఎదురుగా వెళ్తున్న హెలికాప్టర్ కిందకో, పైకో ఎందుకు వెళ్లలేదంటూ ప్రశ్నించారు

అమెరికా రాజధాని వాషింగ్టన్ డీసీ సమీపంలో ప్రయాణికుల విమానం, హెలికాప్టర్ ఒకదాననొకటి ఢీకొట్టి నదిలో కూలిపోయి. ఈ ఘటనలో ఇప్పటి వరకు



18 మంది మృతదేహాలను వెలికితీశారు. ఇంకా, సహాయక చర్యలు కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు. ప్రమాదానికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. హెలికాప్టర్, ప్రయాణికుల విమానం ఢీకొట్టిన తర్వాత భారీ శబ్దంతో మంటలు చెలరేగడం వీడియోలో కనిపిస్తోంది. ఈ ప్రమాద కారణాలపై స్పష్టత రావాల్సి ఉంది. అయితే, కేవలం 30 సెకన్లలోనే ఘోరం జరిగిపోయినట్లు అధికారులు భావిస్తున్నారు.

కన్సాన్ నుంచి ప్రయాణికులతో వస్తోన్న పీఎస్ఏ విమానం ల్యాండింగ్‌కు కొన్ని నిమిషాల ముందు పైలట్‌ను రోనాల్డ్ రీగన్ విమానాశ్రయంలోని ఎయిర్ ట్రాఫిక్ సిబ్బంది సంప్రదించారు. కొత్తగా నిర్మించిన రన్‌వే 33పై ల్యాండ్ చేయగలరా? అని అడిగారు. అందుకు పైలట్లు సమ్మతి తెలపడంతో కొత్త రన్‌వేపై విమానం ల్యాండింగ్‌కు ఏటీసీ క్లియరెన్స్ ఇచ్చింది.

సరిగ్గా అదే సమయంలో స్కిరోస్కీ హెచ్–60 ఆర్మీ హెలికాప్టర్ ఆ మార్గంలోకి వచ్చింది. దీంతో అప్రమత్తమైన ఏటీసీ అధికారి.. హెలికాప్టర్ పైలట్‌కు సమాచారం ఇచ్చారు. 'మీ ముందు ఓ విమానం వస్తోంది కన్పిస్తుందా?' అని అడిగి.. కొన్ని క్షణాల్లోనే మరో రేడియో సందేశం పంపించారు. ఆ తర్వాత కేవలం 30 సెకన్లలోపే దుర్ఘటన జరిగిపోయింది. ఆ రెండూ ఢీకొన్నట్లు భారీ శబ్దం వినిపించింది. రన్‌వేకు 2400 అడుగుల దూరంలో విమానం నుంచి రేడియో ట్రాన్స్‌పాండర్ డేటా నిలిచిపోయింది. విమానం సరిగ్గా నది మధ్యలో ఉన్నప్పుడే సిగ్నల్స్ ఆగిపోయినట్టు గుర్తించారు. రెండూ ఢీకొట్టిన తర్వాత విమానం రెండు ముక్కలైపోగా... హెలికాప్టర్ కూడా తలకిందులుగా కూలింది.

మరోవైపు, విమాన ప్రమాదంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా స్పందించారు.

అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్న ఆయన... సహాయక చర్యలు వేగవంతం చేయాలని సూచించారు. విమానానికి ఎదురుగా వెళ్తోన్న విమానం కిందకు లేదా పైకి ఎందుకు వెళ్లలేదని ఆయన ఏటీసీని ప్రశ్నించారు. ప్రమాదం చోటుచేసుకున్న గగనతలం ప్రపంచంలోనే అత్యంత భద్రత, నిరంతరం పర్యవేక్షణ ఉండే అమెరికా అధ్యక్ష భవనం వైట్‌హౌస్, క్యాపిటల్‌కు దక్షిణాన కేవలం 5 కి.మీ. దూరంలోనే ఈ ప్రమాదం జరగడం గమనార్హం.

# అమ్మాయిలను ఆకర్షించేందుకు డ్రగ్స్ తీసుకున్నాను..

మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ గురించి ప్రజలకు ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. 69 ఏళ్ల వయలోనూ ఆరోగ్యంగా ఉంటూ... అనేక అద్భుతమైన ఆలోచనలు చేస్తూ యువతీయువకులు ఆదర్శంగా నిలుస్తున్నారు. ఇంతటి మహోన్నతమైన వ్యక్తి గతంలో గంజాయి, డ్రగ్స్ తీసుకున్నట్లు చెప్పి షాక్ ఇచ్చారు. నమ్మడానికి కాస్త ఆలోచించేలా ఉన్నా.. నిజంగానే తాను అమ్మాయిలను ఆకర్షించేందుకు డ్రగ్స్ తీసుకున్నట్లు చెప్పుకొచ్చారు. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాల కోసం ప్రత్యేకంగా ఓ పుస్తకాన్నే తీసుకురాబోతున్నారు. ఆ పూర్తి వివరాలు మీకోసం.

మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ గురించి దేశవ్యాప్తంగా ఉన్న ప్రజలకు ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. 69 ఏళ్ల వయసులోనూ ఎంతో ఆరోగ్యంగా ఉండే ఆయన.. అద్భుతమైన ఆలోచనలు చేస్తూ ఎంతో మంది యువతీయువకులకు ఆదర్శంగా నిలుస్తున్నారు. తన సక్సెస్ సీక్రెట్ మంత్రాలను చెబుతూ.. అప్పుడప్పుడూ కుర్రకారులో ఉత్సాహం నింపే ఈయన తాజాగా అదందరికీ షాక్ ఇచ్చారు. ముఖ్యంగా తనకు డ్రగ్స్, గంజాయి అలవాట్లు ఉన్నాయని వివరించారు. అలాగే అమ్మాయిలను ఆకర్షించేందుకు పలుమార్లు ఎల్ఎస్‌డీ అనే నిషేధిత డ్రగ్‌ను తీసుకున్నట్లు కూడా చెప్పుకొచ్చారు.

బిల్ గేట్స్.. తన జీవితానికి సంబంధించిన కథను పుస్తకంగా మలిచారు. "సోర్స్ కోడ్" పేరుతో రాబోతున్న ఈ పుస్తకంలో తనకు సంబంధించిన అనేక విషయాలను వెల్లడించారు. ముఖ్యంగా "సోర్స్ కోడ్"ను మొత్తంగా మూడు పుస్తకాలుగా తీసుకు వస్తుండగా.. మొదటిది "సోర్స్ కోడ్ – మై బిగినింగ్" పేరుతో రాబోతుంది. ఇందులో బిల్ గేట్స్ బాల్యం ఉండబోతున్నట్లు సమాచారం. అయితే చిన్నప్పుడు ఆటిజం సమస్యతో బాధ పడిన బిల్ గేట్స్ దాన్నుంచి ఎలా బయట పడ్డాడు, తనను బాగు చేయించడానికి తల్లిదండ్రులు ఎంతగా కష్ట పడ్డారో కూడా ఆయన అందులో వివరించారట.




ముఖ్యంగా స్కూలింగ్ సమయంలో బిల్ గేట్స్ చేసిన చిలిపి పనులు, ఆయన ఆహారపు అలవాట్లను కూడా తెలిపారు. ముఖ్యంగా టీనేజ్‌లో ఉండగా.. తాను అమ్మాయిలను ప్రేమలో పడేయడానికి డ్రగ్స్ కూడా తీసుకున్నట్లు ఈ పుస్తకంలోనే తెలిపారని.. పీపుల్స్ మేగజైన్ వెల్లడించింది. నిషేధిత ఎల్ఎస్‌డీ డ్రగ్‌ను పలుమార్లు రుచి చూసినట్లు కూడా బిల్ గేట్స్ వివరించారు. గంజాయి కూడా వాడినట్లు చెప్పుకొచ్చాడు. కానీ వీటి వల్ల ఏ ఒక్క అమ్మాయి కూడా తనకు దగ్గర కాలేదని.. స్పష్టం చేశారు.

అలాగే తాను మొదటి సారి మద్యం తాగిన క్షణాల గురించి సోర్స్ కోడ్ పుస్తకంలో చెప్పుకొచ్చారు. తన స్నేహితుడు పాల్ తాగమని బలవంతం చేయడంతో తొలిసారి విస్కీ తాగానని.. కానీ అది ఎక్కువై అనారోగ్యానికి గురైనట్లు కూడా వెల్లడించారు. ఇక అప్పటి నుంచి తనకు విస్కీ అంటే నచ్చదని.. ఇప్పటికీ దాని వాసన కూడా చూడలేకపోతున్నానని పేర్కొన్నాడు. ఇవి మాత్రమే కాకుండా చిన్ననాటి స్నేహితుడు ఓ రోడ్డు ప్రమాదంలో చనిపోవడం. తనను ఎంతగానో కలిసి వేసిందని అందులో వివరించారు. తన యవ్వనం వరకు మాత్రమే రాసిన ఈ పుస్తకం ఫిబ్రవరి 4వ తేదీన విడుదల కాబోతుండగా.. మున్ముందు రాబోతున్న పుస్తకాల్లో మిగతా విషయాలు చెప్పబోతున్నారు. అందులో ఉద్యోగ జీవితం, మైక్రోసాఫ్ట్ లో ప్రయాణం, మెలిందా గేట్స్ తో వివాహం, దాతృత్వ కార్యక్రమాలు ఉండబోతున్నాయి.




# యువతలో పెరుగుతున్న క్యాన్సర్ కేసులు

క్యాన్సర్ రేట్ పెరిగిందని ఓ తాజా అధ్యయనం స్పష్టం చేసింది. ప్రధానంగా 50 ఏళ్లకంటే తక్కువ వయస్సు ఉన్న వ్యక్తులలో క్యాన్సర్ కేసులు పెరిగాయని స్పష్టం చేసింది. నెట్‌వర్క్ ఓపెన్‌లో ఇటీవల ప్రచురించిన అధ్యయనం ప్రకారం, యువతలో అత్యధిక సంఖ్యలో క్యాన్సర్ కేసులు పెరిగాయాని స్పష్టం చేసింది. అధ్యయనం ప్రకారం, యువతలో అత్యధిక సంఖ్యలో క్యాన్సర్ కేసులు నమోదవుతున్నాయని తెలిపింది. పెద్దప్రేగు క్యాన్సర్‌తో సహా జీర్ణశయాంతర క్యాన్సర్‌లు, అన్ని రకాల క్యాన్సర్‌ల కంటే.. 14.80% ఎక్కువగా పెరుగుతున్నాయి. పరిశోధన ఏమి గుర్తించింది.. ఈ పరిశోధనలో 2010 నుంచి 2019 మధ్య కాలంలో 50,000కు పైగా క్యాన్సర్ కేసులను పరిశీలించారు. దీనిలో 50 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న క్యాన్సర్ పేషెంట్స్‌పై ముందస్తుగా దృష్టి సారించింది. ఈ కాలవ్యవధిలో 50 ఏళ్ల కంటే తక్కువ వయస్సు ఉన్నవారిలో క్యాన్సర్ రేటు పెరిగిందని గుర్తించారు. ఇది సంవత్సరానికి సగటున 0.28% పెరుగుదల ఉంది. అపెండిక్స్ క్యాన్సర్ కేసులు 252% పెరిగాయి, పిత్త వాహిక క్యాన్సర్లు 142% పెరిగాయి, గర్భాశయ క్యాన్సర్లు 76% పెరిగాయని ఈ అధ్యయనంలో గుర్తించారు.

**మహిళల్లో ఎక్కువ..**

మహిళల్లో సగటున 4.4% క్యాన్సర్ కేసులు పెరిగినట్లు ఈ అధ్యయనంలో గుర్తించారు. అయితే పురుషులలో 4.91 శాతం క్యాన్సర్ రేట్ తగ్గింది. యాభై ఏళ్లు పైబడిన వారిలో క్యాన్సర్ నిర్ధారణ రేట్లు తగ్గాయని గుర్తించారు. ముప్పైల్లో... క్యాన్సర్ రేటు పెరిగిందని కనుగొన్నారు. యువకులలో జాతి ఆధారంగా పరిశీలించినప్పుడు.. అమెరికన్-ఇండియన్ లేదా అలాస్కా స్థానికులు, ఆసియన్లలో క్యాన్సర్ రేటు ఎక్కువగా ఉంది. శ్వేతజాతీయులలో వృద్ధి రేట్లు స్థిరంగా ఉంది, నల్లజాతీయులలో తగ్గింది.

# బెండకాయల్ని రెగ్యులర్‌గా తింటే...



బెండకాయలు.. వీటిని ఎక్కువగా తింటారు. ఈ కూరగాయతో కూర, సాంబార్, రసం ఇలాచేసుకుని తింటారు. ఎక్కువగా వీటిని కూరలా చేసుకుని తింటారు. అయితే, వీటిని రెగ్యులర్‌గా తింటే చాలా సమస్యలు దూరమవుతాయి. అవేంటో పూర్తిగా తెలుసుకోండి.

పోషకాలు.. బెండకాయలో విటమిన్ ఎ ఉంటుంది. కాబట్టి, ఇది కంటి ఆరోగ్యానికి చాలా మంచిది. అదే విధంగా విటమిన్ కె స్ట్రోక్ వంటి సమస్యలు దూరమవుతాయి. ఇందులో కాల్షియం ఉంటుంది. ఇవి ఎముకలు, దంతాల ఆరోగ్యానికి చాలా మంచిది. అంతేకాదు, ఇందులో మెగ్నీషియం ఉంటుంది. ఇది నాడీ వ్యవస్థని మెరుగ్గా చేస్తుంది. మానసిక ఆరోగ్యాన్ని కాపాడుతుంది.



క్యాన్సర్ కణాలు.. బెండకాయలు బాడీలో మంటను తగ్గిస్తాయి. ముఖ్యంగా ఇందులోని యాంటీ ఆక్సిడెంట్స్ కణాల్లో మంటని తగ్గిస్తాయి. ఇది శరీరం నుండి ఫ్రీ రాడికల్స్ తొలగించడంలో, శరీరంలో మంటను తగ్గించంలో హెల్ప్ చేస్తుంది. అంతేకాకుండా, బెండకాయల్లో క్యాన్సర్ కణాలను చంపి, వాటిని అభివృద్ధి చెందకుండా చేసే సామర్థ్యం ఉంది. కాబట్టి. వీటిని తీసుకోండి.







కొలెస్ట్రాల్ తగ్గడం.. కొలెస్ట్రాల్‌తో ఎన్నో ఆరోగ్య సమస్యలు వస్తాయి. అయితే, కొలెస్ట్రాల్‌ని తగ్గించడంలో ఫైబర్ కీ రోల్ పోషిస్తుంది. అందుకే ఫైబర్ ఎక్కువగా ఉన్న బెండకాయల్ని తీసుకుంటే బాడీలోని కొలెస్ట్రాల్ తగ్గిస్తుంది. దీంతో పాటు బరువు కూడా తగ్గుతారు. ఎందుకంటే ఫైబర్ తీసుకుంటే కడుపు నిండిన ఫీలింగ్ వస్తుంది. కాబట్టి, ఎక్కువగా తినరు. బరువు తగ్గడానికి హెల్ప్ అవుతుంది.

జీర్ణ సమస్యలు.. నేటి కాలంలో చాలా మంది జీర్ణ సమస్యలతో బాదపడతారు. అలాంటి వారికి గుండెల్లో మంట, ఎక్కువగా ఆమ్లత్వం, గుండెల్లో మంట వంటి అనేక ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటారు. కానీ, జీర్ణ సమస్యల్ని తగ్గించడంలో బెండకాయలు బాగా పనిచేస్తాయి.

జిగురు తగ్గాలంటే.. అదే విధంగా, బెండకాయల్ని వండడానికి చాలా మంది ఇష్టపడరు. అందుకు కారణం. అందులో జిగురు ఉంటుంది. అలా కాకుండా ఉండాలంటే వీటిని ముక్కలుగా కట్ చేసి కాసేపు ఫ్యాన్ కింద ఆరబెట్టండి. ఆ తర్వాత దీనిని వండండి. అదే విధంగా, వీటిని వండే ముందు కాసేపు ఫ్రై చేయండి. దీంతో జిడ్డు అనేదే ఉండదు.

# త్వరగా బరువు తగ్గుతారు..



శరీరానికి సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించడంలో పండ్లు ముఖ్య పాత్ర పోషిస్తాయి. అందుకే ఆయా సీజన్లలో.. దొరికే పండ్లను తప్పక తినాలని నిపుణులు సూచిస్తారు. పండ్లలో మనకు మేలు చేసే విటమిన్లు, పోషకాలు, ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు, ఫోలిక్ యాసిడ్, సూక్ష్మపోషకాలు వీటిలో సమృద్ధిగా ఉంటాయి. అయితే, ఆరోగ్యానికి మంచిదని పండ్లు అతిగా తినకూడదని నిపుణులు చెబుతున్నారు. అదేవిధంగా, అధిక కేలరీలు, ఫైబర్, గ్లూకోజ్ అధికంగా ఉండే పండ్లు తప్పుడు కలయికతో రోజులో తప్పుగా తీసుకుంటే, అది బరువు పెరగడానికి, ఇతర ఆరోగ్య సమస్యలకు దారితీసే ప్రమాదం ఉంది.

లో గ్లైసెమిక్ పండ్లు తీసుకోండి..



బరువు తగ్గాలనుకునే వారు, కంట్రోల్‌లో ఉంచుకోవాలనుకునేవారు.. లో గ్లైసెమిక్ పండ్లు తీసుకోవాలని సర్టిఫైడ్ న్యూట్రిషనిస్ట్ డాక్టర్ ఎ.ఎస్. రోహిణి పాటిల్, అన్నారు. మీ డైట్‌లో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉండే.. బెర్రీలు, చెర్రీస్, యాపిల్స్, బేరి, దానిమ్మ వంటి పండ్లు తీసుకోండి. ఈ పండ్లు చక్కెరను రక్తప్రవాహంలోకి మరింత నెమ్మదిగా విడుదల చేస్తాయి, రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో, బరువు పెరగడానికి దోహదపడే స్పైక్‌లను నిరోధించడంలో సహాయపడతాయి.

ప్రొటీన్‌తో మిక్స్ చేసి తీసుకోండి.. మీరు పండ్లను సమతుల్యంగా, సంతృప్తికరంగా చేయడానికి, వాటిని ప్రొటీన్‌తో కలిపి తీసుకోవాలి. గ్రీక్ పెరుగు, కాటేజ్ చీజ్ పండ్లతో, నట్స్ వంటి ప్రొటీన్ రిచ్ ఫుడ్స్‌తో పండ్లు తీసుకుంటే.. ఆకలి కంట్రోల్‌లో ఉంటుంది, మీ కడుపు ఎక్కువసేపు నిండుగా ఉంటుంది.



ఖాళీ కడుపుతో తినొద్దు.. పండ్లలో పోషకాలు పుష్కలంగా ఉన్నా.. వాటిని ఖాళీ కడుపుతో తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు వేగంగా పెరుగుతాయి. దీనిని నివారించడానికి, ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులు తృణధాన్యాలు కలిగి ఉన్న సమతుల్య ఆహారంలో భాగంగా పండ్లను తినండి. పండ్లు ఆరోగ్యానికి మేలు చేసినా, వీటిలో సహజ చక్కెరలు, కేలరీలు అధికంగా ఉంటాయి. మీరు బరువును కంట్రోల్‌లో ఉంచుకోవడానికి, పోర్షన్ కంట్రోల్‌లో ఉంచుకోండి. సిఫార్సు చేయబడిన సర్వింగ్ పరిమాణాలకు కట్టుబడి, రోజంతా వివిధ రకాల పండ్లను ఆస్వాదించండి.



పండ్లు మీదే ఆదారపడకండి.. మీ డైట్‌లో కేవలం పండ్లు మాత్రమే తీసుకుంటే ఆరోగ్యానికి హాని జరుగుతుంది. అదనపు పోషకాలు, ఫైబర్ కోసం మీ భోజనంలో చేర్చుకోండి. ముక్కలు చేసిన పండ్లను సలాడ్‌లకు జోడించండి, స్మూతీస్‌లో కలపండి, తృణధాన్యాలు లేదా వోట్మీల్ కోసం టాపింగ్స్‌గా ఉపయోగించండి.

# ఎక్సర్‌సైజ్ తర్వాత స్నానం చేస్తున్నారా.. ఈ టిప్స్ మీకోసమే..





చెమటలు కక్కే వర్కౌట్ చేశాక చాలా మంది ఏంచక్కా స్నానం చేస్తారు. దీంతో హ్యాపీగా రిలాక్స్ అయినట్లుగా ఫీల్ అవుతారు. జిమ్ వెళ్ళి వచ్చాక స్నానం చేస్తే బాడీ పెయిన్స్ కూడా తగ్గుతాయి. మరి పూర్తి వివరాలు ఏంటో తెలుసుకోండి.

వర్కౌట్ తర్వాత.. ఫుల్ బాడీ వర్కౌట్ తర్వాత చల్లని, గోరువెచ్చని నీటితో స్నానం చేయడం మంచిదని చెబుతున్నారు నిపుణులు. దీని వల్ల బాడీ త్వరగా రికవరీ అవుతుంది. మనం జిమ్‌కి వెళ్ళినా, ఇంట్లోనే వర్కౌట్ చేసినా.. కండరాల్లో మార్పులు వస్తాయి. నొప్పులు కూడా ఉంటాయి. అయితే ఈ సమస్యల్ని తగ్గించేందుకు వర్కౌట్ తర్వాత రెస్ట్ అవసరం. స్నానం చేస్తే ఆ విశ్రాంతి మీకు లభిస్తుంది.


చెమట దూరం.. అయితే, వర్కౌట్ చేసినప్పుడు చాలా మంది చెమటలు పట్టి ఇబ్బందిగా ఫీల్ అవుతారు. అలాంటప్పుడు ఆ సమస్యని దూరం చేసేందుకు, చర్మ సమస్యలు దూరమవ్వడానికి స్నానం చేయడం మంచిది. స్నానం చేస్తే శారీరకంగా, మానసిక రిలాక్స్ అవుతుంది. హ్యాపీగా నిద్రపడుతుంది.

ఐస్ బాత్.. వర్కౌట్ తర్వాత ఐస్ బాత్ చేయడం చాలా మంచిదని చెబుతున్నారు నిపుణులు. దీని వల్ల నొప్పులు తగ్గుతాయి. శరీరంలో మంటను తగ్గించి రక్త ప్రవాహాన్ని మెరుగ్గా చేస్తుంది. దీంతో నొప్పులు తగ్గిపోతాయి. వర్కౌట్ చేసినప్పుడు అయిన గాయాలు, కాళ్ళు, చేతుల నొప్పుల నుంచి ఐస్ బాత్ హెల్ప్ చేస్తుంది. అయితే, మన దేశంలో ఇంకా ఐస్ బాత్ గురించి ఎవరికీ తెలియదు. దీనిని మీరు ట్రై చేయాలంటే ముందుగా డాక్టర్‌ని కన్సల్ట్ అవ్వాలి.



వేడినీటితో స్నానం.. ఇక వర్కౌట్ తర్వాత వేడి నీటితో స్నానం చేస్తే లాభాలతో పాటు నష్టాలు కూడా ఉన్నాయి. గోరువెచ్చని నీరు కండరాలు, కీళ్ళ నొప్పులని తగ్గిస్తుంది. రక్తప్రసరణని మెరుగ్గా చేస్తుంది. అలాగే కండరాలకి అవసరమైన ఆక్సీజన్ లభిస్తుంది. ఇవే కాకుండా వేడి నీటితో స్నానం చేస్తే బీపి తగ్గుతుంది.

నష్టాలు.. వేడి నీటితో స్నానం చేస్తే శరీరంలో మంట తగ్గదు. వాపులు పెరుగుతాయి. వేడి నీటితో స్నానం చేస్తే బాడీ డీహైడ్రేట్ అవుతుంది. గుండె జబ్బులు ఉన్నవారికి అస్సలు మంచిది కాదు. కాబట్టి, ముందుగా అసలు ఏ నీటితో స్నానం చేయాలనేది మీ డాక్టర్‌ని కలిసి కనుక్కోవడం మంచిది.





# కొవ్వులు మిమ్మల్ని ఆరోగ్యంగా ంచుతాయ్..











మీరు తినాల్సిన ఫుడ్స్ ఇవే..! కొవ్వు.. అనగానే మన ఆరోగ్యానికి చెడు చేస్తుంది, అనే అలోచనలో ఉంటాం. అయితే, శరీరం కొవ్వును ఒక ఇంధనంలా ఉపయోగించుకుం టుంది. కొవ్వు చర్మం అడుగున, అవయవాల్లోనూ, ప్రతీ కణం చుట్టూరా కొవ్వు కణజాలం స్టోర్ అయి ఉంటుంది. మన శరీరానికి అవసరమైన శక్తిని అందిస్తూ ఉంటుంది. జీవక్రియలకు ఊతమిచ్చే ఎన్నెన్నో హార్మోన్ల ఉత్పత్తిని కొవ్వు ప్రేరేపిస్తుంది. కణ నిర్మాణం కొవ్వులో కరిగే విటమిన్ల శోషణలో కొవ్వు కీలక పాత్ర పోషిస్తుంది. అందుకే, మన డైట్ సరిపడా ఫ్యాట్స్ కూడా తీసుకోవడం చాలా ముఖ్యం. అయితే, ఇది మితిమీరితేనే అనర్థాలకు దారితీస్తుంది.

కొవ్వుల్లో రకాలు.. సంతృప్త కొవ్వులు.. ఈ కొవ్వులు సాధారణంగా గది ఉష్ణోగ్రత వద్ద ఘనరూపంలో ఉంటాయి. ఇవి ఎక్కువగా మాంసం, పాలు వంటి జంతు ఉత్పత్తులలో, కొబ్బరి నూనె, పామాయిల్ నూనెలో కనిపిస్తాయి. సంతృప్త కొవ్వులను మితంగా తీసుకోవాలని నిపుణులు సూచిస్తిన్నారు. ఇవి ఎక్కువగా తీసుకుంటే.. శరీరంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిలు పెరుగుతాయి. ఇది గుండె సమస్యల ముప్పును పెంచుతుంది.

మోనోఅన్‌శాచురేటెడ్ ఫ్యాట్స్.. ఈ కొవ్వులు గది ఉష్ణోగ్రత వద్ద ద్రవ రూపంలో ఉంటాయి. ఆలివ్ నూనె, అవకాడోలు, నట్స్‌లో ఇవి కనిపిస్తాయి. ఈ కొవ్వులు గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి. ఇవి హెల్తీ ఫ్యాట్స్, చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తాయి. మన డేట్‌లో మోనోశాచురేటెడ్ ఫ్యాట్స్ తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు.

పాలీఅన్‌శాచురేటెడ్ ఫ్యాట్స్.. వీటిలో ఒమేగా -3, ఒమేగా -6 ఫ్యాటీ యాసిడ్స్ ఉంటాయి. చేపలు, అవిసె గింజలు, వాల్‌నట్స్‌లో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ ఉంటాయి. వీటిలో యాంటీఇన్ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. కూరగాయల నూనెలు, నట్స్‌లో ఒమేగా-6 ఫ్యాటీ యాసిడ్స్ ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి మేలు చేస్తాయి.

ట్రాన్స్ ఫ్యాట్స్.. ఇవి హైడ్రోజనేషన్ అనే ప్రక్రియ ద్వారా కృత్రిమంగా ఏర్పడే కొవ్వులు. ఇవి కొన్ని ప్రాసెస్ చేసిన ఆహారాలు, ఫ్రైడ్ ఫుడ్స్‌లో కనిపిస్తాయి. ట్రాన్స్ ఫ్యాట్స్ ఆరోగ్యానికి హాని చేస్తాయని, గుండె సమస్యలు వచ్చే ముప్పు ఎక్కువగా ఉంటుందని నిపుణులు అంటున్నారు. వీటికి దూరంగా ఉండటమే మేలు అని సూచిస్తున్నారు. శాచురేటెడ్ ఫ్యాట్స్ తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. మన ఆహారంలో సంతృప్త, ట్రాన్స్‌ఫ్యాట్‌లను మితంగా తీసుకోవాలని నిపుణులు అంటున్నారు. చాలా వరకు అసంతృప్త కొవ్వులను తీసుకోవాలని అంటున్నారు.

ఒక రోజులో ఎంత ఫ్యాట్ తీసుకోవచ్చు.. ఎంత కొవ్వు తీసుకోవాలనేది.. వ్యక్తిగత ఆహార అవసరాలపై ఆధారపడి ఉంటుంది. మీ రోజువారి కేలరీ ఇన్‌టేక్‌లో 20-35 శాతం వరకు ఫ్యాట్స్ ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. సంతృప్త, ట్రాన్స్ ఫ్యాట్స్‌ను తగ్గించి.. మోనో అన్‌శాచురేటెడ్, పాలీఅన్‌శాచురేటెడ్ ఫ్యాట్స్ తీసుకోవాలి. ఉదాహరణకు, మీరు 2,000 కేలరీల ఆహారం తీసుకుంటే, మీరు దాదాపు 40-55 గ్రాముల కొవ్వును తీసుకోవచ్చు.

ఇవి బెస్ట్ ఆప్షన్.. అవకాడోలు, నట్స్, విత్తనాలు,కొవ్వు చేపలు (సాల్మన్, మాకేరెల్, సార్డినెస్) వంటి అసంతృప్త కొవ్వులు అధికంగా ఉండే ఆహారాలను మీ డైట్‌లో చేర్చుకోండి ఆలివ్ ఆయిల్, కనోలా ఆయిల్ వంటి ఆరోగ్యకరమైన కొవ్వులు అధికంగా ఉన్న నూనెలను వంట చేయడానికి, డ్రెస్సింగ్ కోసం ఉపయోగించండి.

పోర్షన్ కంట్రోల్ చేయండి.. ఫ్యాట్స్‌లో కేలరీలు ఎక్కువగా ఉంటాయి. దీని దృష్టిలో ఉంచుకుని మితంగా తీసుకుంటేనే మేలు. సిఫార్సు చేసి సర్వింగ్ పరిమాణాలకు కట్టుబడి ఉండండి. ఆహారంలో సంతృప్త, ట్రాన్స్ ఫ్యాట్స్‌ను పరిమితం చేయండి. వేయించిన, ప్రాసెస్ చేసిన ఆహారాలకు దూరంగా ఉండండి.

ఎక్కువగా తింటే.. ప్రమాదమే.. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం, ఆహారంలో కొవ్వు ఎక్కువగా తీసుకుంటే.. ఊబకాయం, గుండె సమస్యలు, కొన్ని రకాల క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. కొవ్వు ఆహారం తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు, కొలెస్ట్రాల్, అలాగే లివర్ సమస్యలపై ప్రభావం చూపే గట్ ఆరోగ్యం, జీవక్రియను కూడా ప్రభావితం అవుతుంది.

# వరుస హిట్లతో దూసుకుపోతున్న రష్మిక

కుబేరలో అద్భుత నటన అంటూ నాగ్, చిరుల పొగడ్తలు

నేషనల్ క్రష్ రష్మిక ఈ మధ్య వరుస హిట్స్ కొడుతూ గోల్డెన్ లెగ్‌గా మారింది. ఆమె ఇటీవలి కాలంలో నటించిన అన్ని చిత్రాలు మంచి విజయాలు సాధించాయి. రీసెంట్‌గా వచ్చిన కుబేర చిత్రం కూడా పెద్ద విజయం సాధించింది. కుబేర చిత్రం శేఖర్ కమ్ముల దర్శకత్వంలో తెరకెక్కగా, ఇందులో ధనుష్, రష్మిక, నాగార్జున ప్రధాన పాత్రలు పోషించారు. జూన్ 20న విడుదలైన ఈ చిత్రం మంచి విజయం సాధించింది. తమిళంలో కంటే తెలుగులోనే ఈ చిత్రం

ఎక్కువగా ఆడేస్తోంది. తెలుగు, ఓవర్సీస్‌లో మాత్రం కుబేర దుమ్ము దులిపేస్తోంది. ఇప్పటికే అరవై కోట్లకు పైగా గ్రాస్ సాధించినట్టుగా సమాచారం.కుబేరా' చిత్రం బ్లాక్‌బస్టర్ టాక్ తెచ్చుకోవడంతో తాజాగా సక్సెస్ మీట్ నిర్వహించారు. ఈ సక్సెస్‌మీట్‌కి మెగాస్టార్ చిరంజీవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా దర్శకుడు శేఖర్ కమ్ముల, నటులు నాగార్జున, ధనుష్‌లపై చిరంజీవి ప్రశంసల వర్షం కురిపించారు. అయితే ఈ ఈవెంట్‌లో రష్మిక మందన్నపై చిరంజీవి, నాగార్జున చేసిన కామెంట్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. నాగార్జున మాట్లాడుతూ, 'శేఖర్ కమ్ముల ఇచ్చిన ఈ పాత్ర మొదట ఇబ్బందిగా అనిపించినా, నా పెర్ఫార్మెన్స్‌కి మంచి స్పందన రావడంతో చాలా సంతృప్తిగా ఉంది. ఆ క్రెడిట్ పూర్తిగా శేఖర్‌కే చెందుతుంది' అన్నారు. ఇక రష్మిక గురించి మాట్లాడుతూ.. ఆమెను అందరూ నేషనల్ క్రష్ అంటారు, ఇప్పటి నుండి నాకు క్రష్. క్షణక్షణంలో శ్రీదేవి ఎలా కనిపించారో, రష్మిక ఈ సినిమాలో అలా కనిపించింది అని వ్యాఖ్యానించారు. ఆయన మాటలపై రష్మిక ఎంతో సంతోషపడింది. ఇక మెగాస్టార్ చిరంజీవి కూడా రష్మికపై ప్రశంసలు కురిపిస్తూ

'నేను చెప్పాల్సింది నువ్వే చెప్పేశావ్ నాగ్. రష్మిక నేషనల్ క్రష్ మాత్రమే కాదు.. నా క్రష్ కూడా. నీ మొదటి సినిమా ఈవెంట్‌కి కూడా నేనే గెస్ట్‌గా వచ్చాను.

అప్పటి నుంచి నీ అభినయాన్ని గమనిస్తున్నా .

సినిమా సినిమాకి నీ ఇమేజ్ పెరుగుతూనే ఉంది. కుబేరా చిత్రంలో రష్మిక మొదట్లో మోసపోయే సీన్ చూస్తే నాలో సౌందర్యని గుర్తుకు తెచ్చింది. క్లైమాక్స్ ముందు చిన్న పిల్లాడిని చేతిలో పట్టుకున్నప్పుడు నీ యాక్టింగ్ అసాధారణంగా ఉంది. స్క్రీన్ మీద నువ్వు కనిపిస్తే నీ కళ్లకే అట్టిపడిపోతాం. నువ్వు కళ్లతోనే నటించగలవు. నువ్వు నేషనల్ క్రష్ కాదు? ఇంటర్నేషనల్ క్రష్' అంటూ చిరంజీవి రష్మికపై ప్రశంసలు కురిపించారు.









# అతిపెద్ద డిజాస్టర్ మూవీ థగ్‌లైఫ్

ఫెయిల్యూర్ ఆశించలేదు...క్షమించండి ప్రేక్షకులకు మణిరత్నం వినతి భారీ అంచనాల మధ్య థియేటర్లలో అడుగుపెట్టిన అనేక పాన్ ఇండియా సినిమాలు, బాక్సాఫీస్ వద్ద చతికిలపడిన విషయం తెలిసిందే. వాటిలో అత్యంత విఫలమైన సినిమాగా కమల్ హాసన్, మణిరత్నం కాంబినేషన్‌లో వచ్చిన 'థగ్ లైఫ్' నిలిచింది. సుమారు రూ.200 కోట్ల భారీ బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ సినిమా, బాక్సాఫీస్ వద్ద కేవలం పదుల కోట్ల వసూళ్లకే పరిమితమైంది. ఈ ఫెయిల్యూర్‌తో నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్లు కలిపి రూ.150 కోట్లకు పైగా నష్టాలను ఎదుర్కొన్నారు. ఈ మూవీ జూన్ 5న ప్రపంచ వ్యాప్తంగా 4917 స్క్రీన్లలో విడుదల అయ్యింది. కమల్ హాసన్ అభిమానుల్లో భారీ హైప్ ఉన్నప్పటికీ, మొదటి రోజు వసూళ్లు కేవలం రూ.15.5 కోట్లు మాత్రమే వసూలు అయ్యాయి. ఇక కమల్ హాసన్ తన 70 ఏళ్ల వయసులోనూ శక్తివేల్ పాత్రలో అద్భుతంగా నటించారని విమర్శకులు ప్రశంసించాగా. శింబు కూడా యాక్టింగ్‌లో అస్సలు తగ్గలేదు. కానీ అతని పాత్రకు స్క్రీన్ టైమ్, డెప్త్ లేకపోవడంతో పూర్తిగా ప్రభావం చూపలేకపోయాడు. ఏ.ఆర్. రెహమాన్ మ్యూజిక్, రవి కె. చంద్రన్ సినిమాటోగ్రఫీ, శ్రీకర్ ప్రసాద్ ఎడిటింగ్ వంటి టెక్నికల్ యాస్పెక్ట్స్ ఉన్నా, స్టోరీలో బలం లేకపోవడం వాటన్నింటినీ వెనక్కి నెట్టింది. ఆరు రోజుల్లో సగానికి పైగా స్క్రీన్స్ తగ్గిపోయాయి. థియేటర్లలో ఈ సినిమా ఎనిమిది వారాలు ఆడాలని ప్లాన్ చేసినప్పటికీ, నాలుగు వారాల్లోనే ఓటీటీ ప్లాట్‌ఫామ్ నెట్‌ఫ్లిక్స్‌లో రిలీజ్ కాబోతుంది. ముఖ్యంగా కర్ణాటకలో రిలీజ్ అవ్వకపోవడం మరో మైనస్. అలా మొత్తంగా 'థగ్ లైఫ్' బాక్సాఫీస్ ఫెయిల్యూర్ నిర్మాతలకు రూ.150 కోట్లకు పైగా నష్టాన్ని మిగిల్చింది.

తన దర్శకత్వంలో వచ్చిన 'థగ్ లైఫ్'ప్రేక్షకుల అంచనాలను అందుకోలేకపోయిందని దర్శకుడు మణిరత్నం ఆవేదన చెందారు. ఈ విషయంలో ఆడియన్స్‌కు క్షమాపణలు చెప్పారు. ప్రేక్షకులు మరో క్లాసిక్‌ను ఆశించారని అన్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో 'థగ్ లైఫ్' మూవీ ఫెయిల్యూర్‌పై స్పందించారు. 'మా ఇద్దరి నుంచి మరో 'నాయకుడు'ను ఆశించిన వారికి నేను చెప్పగలిగేది ఒక్కటే. మమ్మల్ని క్షమించండి. ఆ సినిమా కంటే తక్కువ దాన్ని చేయడం మా ఉద్దేశం కాదు. అలాంటి ఆలోచన మాకెప్పుడూ లేదు. అలా ఎలా చేయాలనుకుంటాం. మేం పూర్తిగా భిన్నమైనదాన్ని అందించాలనుకున్నాం. ఎక్కువ అంచనా వేయడంతో మేం అనుకోని ఫలితాన్ని అందుకున్నాం. మేము అందించిన దానికంటే ఆడియన్స్ భిన్నంగా కోరుకున్నారని అర్థం చేసుకున్నా' అని మణిరత్నం అన్నారు. వీరిద్దరి కాంబినేషన్‌లో వచ్చిన 'నాయకుడు' అప్పట్లో సంచలనం సృష్టించింది. దాదాపు 37 ఏళ్ల తర్వాత వీరిద్దరి కాంబోలో తెరకెక్కిన చిత్రమే 'థగ్ లైఫ్'. దీంతో ఈ సినిమాపై ప్రేక్షకులు భారీ అంచనాలు పెట్టుకున్నారు.

# చిత్ర పరిశ్రమకు ధైర్యాన్ని ఇచ్చిన శేఖర్ కమ్ముల

సక్సెస్ మీట్‌లో చిరంజీవి ప్రశంసలు

'ప్రేక్షకుల్ని థియేటర్లకు రప్పించడం కష్టమైన ఈరోజుల్లో.. 'కుబేర' లాంటి కథా బలమున్న ఎమోషనల్ సినిమాతో చిత్ర పరిశ్రమకు గొప్ప ధైర్యాన్ని, భరోసాని అందించారు దర్శకుడు శేఖర్ కమ్ముల' అని కథానాయకుడు చిరంజీవి అన్నారు. ధనుష్, నాగార్జున, రష్మిక ప్రధాన పాత్రధారులుగా శేఖర్ కమ్ముల తెరకెక్కించిన చిత్రమే 'కుబేర'. ఇటీవల విడుదలైన నేపథ్యంలో ఆదివారం రాత్రి హైదరాబాద్‌లో సక్సెస్‌మీట్ ఏర్పాటు చేశారు. దీనికి చిరంజీవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'ఈ చిత్రంలో నా మనసుకు హత్తుకున్న పాత్ర దేవానే. ఓ స్టార్ ఇమేజ్ ఉండి ఇలాంటి భిన్నమైన పాత్రలు చేయగల ఒకే ఒక్క నటుడు భారతీయ చిత్రసీమలో ధనుష్ మాత్రమే. శేఖర్ కేవలం తనని దృష్టిలో పెట్టుకునే ఈ కథ సిద్ధం చేసుకున్నాడేమో అనిపిస్తుంది. ఒకవేళ ఇలాంటి పాత్రను నన్ను చేయమన్నా నా వల్ల అయ్యేది కాదేమో. ఈ దేవా పాత్రను ధనుష్ అంత సహజంగా ఇంకెవ్వరూ చేయలేరు. ఈ సినిమాతో ఆయన కచ్చితంగా మరో జాతీయ అవార్డు అందుకుంటారని నమ్ముతున్నా. శేఖర్ కమ్ముల ఈ 25ఏళ్లలో తాను అనుకున్న కథలు, పాత్రలతో పది లోపే చిత్రాలే చేశారు.




కానీ, వాటినే ఒక్కో ఆణిముత్యంగా చేసుకుంటూ ప్రేక్షకుల మదిలో సుస్థిర స్థానాన్ని ఏర్పరచుకున్నారు. ఈ సినిమాతో నాగార్జునకు ఓ కొత్త దారి తెరుచుకున్నట్లయింది. తనకి ఇక నుంచి ఇలాంటి వైవిధ్యభరితమైన పాత్రలు మరిన్ని వస్తాయి. నేను కూడా తన పంథాలోనే సమంగా ముందుకొచ్చేస్తానని నమ్ముతున్నా. ఈ సినిమాతో రష్మిక నేషనల్ క్రష్ నుంచి ఇంటర్నేషనల్ క్రష్‌గా మారిపోయింది. నటుడు ధనుష్ మాట్లాడుతూ.. 'ఇది నాకు ఆ మహాదేవుడు ఇచ్చిన సినిమా. యాక్షన్ చిత్రాలకు తప్ప ఇలాంటి సినిమాల కోసం ప్రేక్షకులు థియేటర్లకు రావట్లేదనే అపోహను ఈ 'కుబేర'తో పటాపంచలు చేశారు దర్శకుడు శేఖర్ కమ్ముల' అన్నారు.

'ఈ చిత్రానికి ప్రేక్షకులు తమ మదిలో గొప్ప స్థానమిచ్చారు. ఇలాంటి సినిమాలు మరిన్ని తీయడానికి నాకు కావాల్సినంత ధైర్యాన్నిచ్చారు' అన్నారు దర్శకుడు శేఖర్ కమ్ముల. 'ఇది పూర్తిగా శేఖర్ కమ్ముల సినిమా. ఇందులో నేను, ధనుష్, రష్మిక.. ప్రతి ఒక్కరం పాత్రలమే' అన్నారు హీరో నాగార్జున. ఈ కార్యక్రమంలో రష్మిక, సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్‌మోహన్ రావు, జాన్వి నారంగ్, దేవిశ్రీ ప్రసాద్, తోట తరణి, నికేత్ బొమ్మి, చైతన్య పింగళి, భాస్కర భట్ల, నంద కిశోర్ తదితరులు పాల్గొన్నారు.





# సితారే జమీన్ పర్..ఓ మంచి సినిమా

ఎక్స్ వేదికగా మహేశ్‌బాబు ప్రశంసలుఆమిర్ ఖాన్ ప్రధాన పాత్రలో తెరకెక్కిన చిత్రం 'సితారే జమీన్ పర్' ఇటీవల ప్రేక్షకుల ముందుకువచ్చి ఈ అందరి హృదయాలను కదిలించేస్తోంది.

ఇప్పటికే నెట్టింట ప్రశంసలు అందుకున్న ఈ సినిమాకు మహేశ్ బాబు కూడా ఫిదా అయ్యారు. ఎక్స్ వేదికగా దీనిపై పోస్ట్ పెట్టారు. 'అద్భుతమైన సినిమా. ఆమిర్ ఖాన్ ఇతర క్లాసిక్ సినిమాల్లాగానే 'సితారే జమీన్ పర్' కూడా మిమ్మల్ని నవ్విస్తుంది, ఏడిపిస్తుంది, చప్పట్లు కొట్టేలా చేస్తుంది. 'సితారే జమీన్ పర్' చూశాక కచ్చితంగా చిరునవ్వుతో బయటకు వస్తారు' అంటూ చిత్రబృందాన్ని అభినందించారు. ఈనెల 20న ప్రేక్షకుల ముందుకువచ్చిన 'సితారే జమీన్ పర్' సామాన్యుల నుంచి సెలబ్రిటీల వరకూ అందరి మనసులను దోచుకుంటోంది.






# దేవిశ్రీప్రసాద్ వ్యాఖ్యల దుమారం

టాలీవుడ్‌లో ఉన్నది ఉన్నట్లు బయటకు మాట్లాడే వ్యక్తుల్లో సంగీత దర్శకుడు దేవిశ్రీప్రసాద్ ఒకరు. తన వర్క్ గురించి, లేదా సినిమాకి సంబంధించిన ఏదైనా విషయంలో. దర్శక నిర్మాతలు మాట్లాడిన మాటలు నచ్చకపోతే.. సినిమా వేదికపైనే వారికి నిరభ్యంతరంగా సమాధానమిస్తాడు. అలాంటి దేవిశ్రీప్రసాద్ తాజాగా రెమ్యూనరేషన్ గురించి చేసిన హాట్ టాపిక్ గా మారాయి. జూన్ 20న విడుదలైన 'కుబేర' మూవీ మంచి కలెక్షన్లు సాధించగా, ఈ సందర్భంగా జరిగిన సక్సెస్ మీట్ లో చిరంజీవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ ఈవెంట్‌లో దేవిశ్రీ ప్రసాద్ చేసిన కామెంట్లు విపరీతంగా వైరల్ అవుతున్నాయి. 'కుబేర నిర్మాత సునీల్ నారంగ్ గారు నా రెమ్యూనరేషన్ పూర్తిగా సినిమా విడుదలకు ముందే క్లియర్ చేశారు. సినిమా బ్లాక్ బస్టర్ అయింది. టైం కి పేమెంట్ కూడా వచ్చేసింది. మ్యూజిక్ బాగుందని పొగిడారు కూడా. అంతకంటే ఇంకేం కావాలి?' అని ఆనందం వ్యక్తం చేశారు. ఇకపోతే

'పేమెంట్ ఇస్తానని బాకీ పెట్టడం కంటే, మాట్లాడతానని బాకీ పెట్టడం మంచిదే' అని వ్యాఖ్యానించారు. ఇక ఈ మాటలు వినగానే అందరికీ అనుమానాలు మొదలయ్యాయి. పేమెంట్ బాకీ పెట్టిన వారు ఎవరు? ఆయన మాటలు పరోక్షంగా మైత్రి మూవీ మేకర్స్ గురించా.. అనే చర్చ మొదలైంది. ఎందుకంటే 'పుష్ప 2' సమయంలో దేవిశ్రీ,మైత్రి మధ్య కొంత దూరం ఏర్పడినట్లు టాక్ వినిపించింది. ఆ నేపథ్యంలో ఇప్పుడు ఆ-హూఖ చేసిన వ్యాఖ్యలు పరోక్షంగా అల్లు అర్జున్-సుకుమార్ టీమ్‌కి సంకేతంగా అనిపిస్తున్నాయి. అయితే, ఆయన స్పష్టంగా ఎవరి పేరు చెప్పలేదు. కానీ టాలీవుడ్ వర్గాల్లో మాత్రం ఈ కామెంట్స్ ఊపందుకున్నాయి.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,